RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 212 శనివారం, డిసెంబర్ 13 2025, పేజీలు - 8 వెల : 3/-







# తెలంగాణలో రూ.58 వేల కోట్ల పెట్టుబడులకు అమెజాన్ రెడీ

తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడిని తీసుకొచ్చింది. తెలంగాణలో వేల కోట్ల పెట్టుబడి పెట్టడానికి అమెజాన్ ముందుకు వచ్చింది. రాష్ట్రంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ తమ కార్యకలాపాలను భారీగా విస్తరించనుంది. దీనిలో భాగంగా రూ.58 వేల కోట్ల (7 బిలియన్ అమెరికన్ డాలర్లు) పెట్టుబడితో, క్లౌడ్ సెంటర్ల విస్తరణ కోసం.. అమెజాన్.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో ఒక వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకుంది. అమెజాన్–తెలంగాణల మధ్య కుదిరిన ఒప్పందం ద్వారా రాష్ట్రం ఒక కీలకమైన డిజిటల్ మౌలిక సదుపాయాల మైలురాయిని సాధించినట్లు అయ్యిందని అధికారులు అంటున్నారు.రేవంత్ సర్కార్.. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని పెట్టుకున్న లక్ష్యానికి.. అమెజాన్ ఒప్పందం ఎంతో దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అమెజాన్‌తో కుదిరిన ఈ ఒప్పందం గురించి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ ఒప్పందంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం.. తమ డేటాసెంటర్ సామర్థ్యాన్ని వేగంగా పెంచుకోవడానికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించనుంది. అంటే విద్యుత్, ప్రభుత్వం నుంచి అనుమతులు, భూమి, కనెక్టివిటీ, వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం వంటి అన్ని రకాల సౌకర్యాలను కల్పించడమే కాక.. ప్రభుత్వం నుంచి అన్ని రకాల మద్దతు అందించనుంది.రాబోయే 14 సంవత్సరాల్లో 7 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడితో, హైదరాబాద్‌లోని రీజియన్‌ను మరింత బలోపేతం చేయనున్నారు. అమెజాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం. తెలంగాణలో ఏఐ, ఆవిష్కరణలు, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ మౌలిక సదుపాయాలను ప్రధాన వృద్ధి ఇంజిన్‌లుగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. అమెజాన్ వంటి ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలు.. తెలంగాణ రాష్ట్రం మీద విశ్వాసం ప్రకటించడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్రంలోకి వచ్చిన ఈ భారీ పెట్టుబడులు.. తమ పాలన, స్థిరత్వం, 'తెలంగాణ రైజింగ్ 2047' పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. అమెజాన్ ఒప్పందం.. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే తమ లక్ష్యాన్ని మరింత వేగవంతం చేయనుంది అని పేర్కొన్నారు.అనంతరం ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడారు. అమెజాన్ వెబ్ సర్వీస్ విస్తరణతో.. హైదరాబాద్ ఇండియా డేటాసెంటర్ రాజధానిగా నిలుస్తుందన్నారు. అమెజాన్ ఒప్పందం.. రాష్ట్రంలో ఉద్యోగాలు, ఆవిష్కరణ అవకాశాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, క్లౌడ్, ఏఐ రంగాల్లో అవకాశాలను విస్తృతంగా పెంచుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# కుదుటపడిన ఇండిగో సంక్షోభం

## - శీతాకాలం పొగమంచుపై కేంద్రం ఫోకస్



**న్యూ ఢిల్లీ :**ఇండిగో సంక్షోభం వల్ల వేల సంఖ్యలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇండిగో సంక్షోభం ఇప్పుడిప్పుడే కుదుటపడుతుండగా, పౌరవిమానయాన శాఖకు శీతాకాలం రూపంలో మరో సవాల్ ఎదురుకాబోతోంది. శీతాకాలంలో ఏర్పడే పొగమంచు ప్రభావం విమాన సర్వీసులపై తీవ్రంగా పడుతోంది. ఈ క్రమంలో పొగమంచు వల్ల ప్రయాణికులకు ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంపై కేంద్రం ఫోకస్ పెట్టింది.ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు శుక్రవారం ఎయిర్ ఇండియా, ఇండిగో వంటి ఎయిర్?లైన్స్?తో పాటు డీజీసీఏ, ఏఏఐ, సీఐఎస్‌ఎఫ్ వంటి నిర్వహణ సంస్థలతో సమీక్ష నిర్వహించారు. ప్రయాణికులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు విమానయాన, నిర్వహణ సంస్థలకు దిశా నిర్దేశం చేశారు. విమాన సర్వీసులపై పొగమంచు ప్రభావాన్ని తగ్గించేందుకు తగిన ఎస్‌ఓపీలను అమలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా విమానయాన కార్యకలాపాలను సజావుగా నిర్వహించాలని, రియల్? టైమ్? డేటా మార్పిడి, వార్? రూమ్? యాక్టివేషన్, కాట్? కంప్లైంట్?? వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి రామ్మోహన్? తెలిపారు. ప్రయాణికులకు ఏదైనా అసౌకర్యం కలిగితే స్పష్టమైన జవాబుదారీతనంతో వ్యవహరించాలని చెప్పారు.

# జన గణనకు రూ.11,718 కోట్లు కేటాయించిన కేంద్రం

**ఢిల్లీ:** జన గణనపై కేంద్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. జనాభా గణనను రూ. 11,718.24 కోట్ల వ్యయంతో నిర్వహించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ ఈ మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. 2027లో దేశవ్యాప్తంగా రెండు విడతల్లో జరగనున్న జనగణన జరగనుందని కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఇళ్ల జాబితా రూపకల్పన జరుగుతుందని వెల్లడించారు. ఆ తర్వాత ఏడాది ఫిబ్రవరి నుంచి దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణను కూడా జరగనుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. 2027 జనగణన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు వంటి పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రివర్గంలో తీసుకున్న అంశాలను వివరించారు.

**కీలక నిర్ణయాలు ఇవే.**

1. 2027లో రెండు విడతల్లో జరగనున్న జనగణన కోసం రూ.11,718 కోట్ల బడ్జెట్‌ను కేబినెట్ ఆమోదించింది.ఈ జనగణనను డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి నిర్వహించనున్నారు.
2. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు 'పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన' గా మారుస్తూ నిర్ణయం
3. ఈ పథకం కింద ఒక కుటుంబానికి ఏడాదికి ఉన్న గరిష్ఠ పని దినాలను 100 నుంచి 120 రోజులకు పెంచింది. రోజు కూలీని రూ.240గా నిర్ణయించింది. రూ.1.51 లక్షల కోట్లు కేటాయింపు.



4. బొగ్గు గనుల్లో పలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.
5. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 పెంచాలని నిర్ణయం తీసుకుంది.
6. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది.
7. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం
8. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కింద రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం
9. పీఎం కిసాన్ సంపద యోజన. రూ.6,520 కోట్లు కేటాయింపు.
10. క్వాంటం టెక్నాలజీ పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయింపు

# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ



**హైదరాబాద్:** సాంఘిక, గిరిజన, బీసీ, సాధారణ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో 5వ తరగతిలో ప్రవేశానికి సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు గురుకులాల్లో ఖాళీల భర్తీకి కూడా దరఖాస్తులు స్వీకరిసున్నారు. సెట్ కన్వీనర్, ఎస్సీ గురుకుల సొసైటీ సెక్రటరీ కృష్ణఆదిత్య గురువారం ప్రకటన విడుదల చేశారు. జనవరి 21లోగా దరఖాస్తులు సమర్పించాలి . ఫిబ్రవరి 22న రాష్ట్ర వ్యాప్తంగా రాత పరీక్ష ఉంటుందని తెలిపారు. ఆర్జేడీగా సోమిరెడ్డికి అదనపు బాధ్యత : పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ ఆర్జేడీ ఈ విజయలక్ష్మి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఓపెన్‌స్కూల్ సొసైటీలో పనిచేస్తున్న సోమిరెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్‌గాను సోమిరెడ్డికే అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డైరెక్టర్ నవీన్ నికోలస్ గురువారం ఉత్తర్వులిచ్చారు.

# హామీలు ఇవ్వడమే తప్ప ప్రభుత్వం నెరవేర్చిందేమీ లేదు



**హైదరాబాద్:** నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో గురువారం తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు, ఎమెల్సీ కల్వకుంట్ల కవిత జాగ ృతి జనం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైదాబాద్‌లో స్టీల్‌బ్రిడ్జి పనులను పరిశీలించి ఐదేళ్లుగా నిర్మాణం జరుగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడమే తప్ప నెరవేర్చిందేమీ లేదని విమర్శించారు. పాతబస్తీలో పర్యటిస్తే గోతులమయంగా మారిన రోడ్లు, 30ఏళ్ల క్రితం వేసిన మ్యాన్‌హోళ్లు తప్ప నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పైపులైన్లు కనిపించడం లేదన్నారు.పురాణ షహర్ కాదు.. హమారా షహర్ అని, అందరితో సమానంగా అభివ ృద్ధి జరగాలని కోరారు. గౌలిపురా ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించాలన్నారు. పాతబస్తీ అభివ ృద్ధికి ప్రభుత్వం తక్కువ బడ్జెట్ ఇచ్చి చిన్నచూపు చూస్తున్నదని ఆరోపించారు. ముసారాంబాగ్ చౌరస్తాలో ఎససీ, ఎస్‌టీ, బీసీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో దానిపై ఆధారపడిన చాలా మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదముందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. హామీ ప్రకారం విద్యార్థులకు స్కూటీలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు.మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి వ్యాపారులు, హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 42 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ మార్కెట్‌లో కనీస సౌకర్యాలు, పారిశుధ్యంపై ప్రభుత్వం ద ృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. యాకుత్‌పుర నియోజకవర్గం సింగరేణి కాలనీ, ఖాజాబాగ్, చింతల బస్తీల్లో కవిత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుడిసెవాసులతో సమావేశం నిర్వహించారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చినా బస్తీల్లో కనీస మౌలిక సదూపాయాలు లేక ప్రజలు దుర్భర జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలోజాగృతి నాయకులు శైలజా గౌడ్, రాధాక ృష?, ఆశిశ్ దూబె, సాయి పాల్గొన్నారు.

# పల్లెల నుంచే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్

**హైదరాబాద్, డిసెంబర్ 12:** తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్‌ఎస్ పార్టీ మద్దతుదారులు హెూరాహెూరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్‌ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా..



# దేశంలోని కాలుష్యంపై ప్రత్యేక ప్లాన్ అవసరం

**న్యూ ఢిల్లీ :**దేశంలోని ప్రధాన నగరాలన్నీ విషపూరిత గాలితో కమ్ముకున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని, కోట్లాది మంది పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ సమస్య రాజకీయాలకతీతమైందని, ప్రభుత్వం–ప్రతిపక్షం కలిసి చర్చించి ఒక వ్యవస్థాత్మక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన లోక్‌సభలో పేర్కొన్నారు. వేలాది మంది క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలతో!రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మన దేశంలోని చాలా పెద్ద నగరాలు ప్రాణాంతక గాలిముసుగులో జీవిస్తున్నాయి. కోట్లాది పిల్లలకు ఊపిరితిత్తుల వ్యాధులు వస్తున్నాయి. వారి భవిష్యత్తు నాశనం అవుతోంది. వేలాది మంది క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు. ఇది రాజకీయాల అంశం కాదు. అధికారపక్షం– ప్రతిపక్షం అందరూ ఏకాభిప్రాయం కాగలిగే విషయం ఇది" అని అన్నారు.దేశంలో పెరుగుతున్న కాలుష్యంపై చర్చ నిర్వహించి, ప్రతి మెట్రో నగరానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని ప్రధాని ముందుకు రావాలని రాహుల్ సూచించారు. "ఇదొక పెద్ద సమస్య. అందరూ కలిసి పనిచేసి, తగిన చర్యలు తీసుకునేలా పార్లమెంట్‌లో సవివర చర్చ నిర్వహించాలి. ఒకరినొకరు విమర్శించుకునే చర్చలు కాకుండా, దేశానికి ఉపయోగపడే చర్చ జరగాలి.



# విశాఖ కాగ్నిజెంట్‌లో 25 వేల మందికి ఉద్యోగాలు

**విశాఖపట్నం, డిసెంబర్ 12:** విశాఖపట్నం రావడం తన సొంతింటికి వచ్చినట్లుగా ఉందని కాగ్నిజెంట్ సంస్థ సీఈవో రవికుమార్ వెల్లడించారు. విశాఖపట్నం నగరం భవిష్యత్తులో ఎ.ఐ హబ్‌గా మారుతుందన్నారు. శుక్రవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో కాగ్నిజెంట్ టెక్నాలజీ సంస్థ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ రవి కుమార్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలోని కాగ్నిజెంట్ సంస్థలో 25 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించారు. ముందుగా 8 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఒప్పందం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. తాము జీసీసీ సెంటర్ సైతం ఏర్పాటు చేస్తామని చెప్పారు.విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్, సత్వా సంస్థతోపాటు మరో ఏడు ఐటీ సంస్థలకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తోపాటు కాగ్నిజెంట్ సంస్థ ప్రతినిధులు కలిసి భూమి పూజ చేశారు. ఈ కాగ్నిజెంట్ సంస్థకు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతా ఉన్నాయని గుర్తు చేశారు.అంతేకాదు.. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ఈ సంస్థ ఉందని వివరించారు. భారత్ నుంచే దాదాపు రెండున్నర లక్షల మంది ఈ సంస్థలో పని చేస్తున్నారని తెలిపారు. వీరిలో 80 శాతం మంది భారతీయులేనని పేర్కొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి ఏమి లేదు.

**- పల్లెల్లో ప్రచార హెూరు.. గులాబీ జోరు**

**- సర్పంచ్, వార్డు అభ్యర్థులకు మద్దతు.**

**- మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డిల ముమ్మర ప్రచారం**





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు,) మెదక్ మండలం మక్తభూపతిపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చెవిటి అశోక్,వార్డు సభ్యులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, యం. పద్మాదేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేశశిధర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి చెవిటి అశోక్ ఉంగరం గుర్తకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రేవంత్ ప్రభుత్వానికి చెంప పెట్టు అయ్యేలా తీర్పుఇవ్వాలని ఓటర్లను కోరారు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో పది సంవత్సరాలు గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకు పోయాయని పేర్కొన్నారు.గత 10 ఏండ్ల పాలనలో విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ అందించారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులలో గ్రామాల్లో విద్యుత్ సమస్యలు నెలకొన్నాయని పేర్కొన్నారు.420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలకు శూన్యహస్తం చూపిందని ఎద్దేవా చేశారు. రైతులకు రైతు భరోసా ఎగ్గొట్టిందని, రైతులకు రైతు రుణమాఫీకి దిక్కులేదన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం మాయమాటలు చెబుతున్నారని నమ్మవద్దని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.గ్రామలలో కాంగ్రెస్ సర్పంచ్ లు లేకపోతే అభివృద్ధి ఆగిపోతుందని బెదిరిస్తున్నారని అవన్నీ మాయ మాటలు అన్నారు, రెండేండ్లు అధికారంలో ఉంటే గ్రామాల అభివృద్ధి గురించి కాంగ్రెసు ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లు ఉంటే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారనీ పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలను ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించాలన్నారు.అమలు కానీ హామీలు గుప్పిస్తూ, కల్లబొల్లి మాయమాటలతో ఓట్లు వేయించుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ కూడా సరిగా అమలు చేయలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా ఇప్పటికీ మహిళలకు రూ.2,500 నగదు ఇవ్వలేదని, రైతు రుణమాఫీ ఆగమాగం చేశారని,వరికి ధరలు లేవని ధ్వజమెత్తారు.సన్న వడ్లకు బోనస్ ఎత్తేశారని, రైతు భరోసా రెండు విడుతలు పెండింగ్ ఉందని మండిపడ్డారు.పదేండ్ల కేసీఆర్ పాలనలో ఏనాడూ రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడలేదన్నారు.కానీ కాంగ్రెస్ పాలనలో ఈఏడాది కర్షకులకు నరకం చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఓటేసే ముందు రేవంత్ పాలనలో జరిగిన అన్యాయాలను గుర్తు చేసుకోవాలని సూచించారు. పల్లెలోల వీధిలైట్లు కాలిపోతే తెప్పించే పరిస్థితి నేడు లేదని, తడి, పొడి చెత్తను సేకరించేందుకు జీపీకి ఏర్పాటు చేసిన ట్రాక్టర్లు మూలన పడేశారని దుయ్యబట్టారు.జీపీ సిబ్బందికి వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. అభివృద్ధి మళ్ళీ జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీవైస్ చైర్మెన్ యం.లావణ్య రెడ్డి ,మెదక్ మండల అధ్యక్షులు యం. అంజా గౌడ్,మాజీ ఎంపీపీ కిష్టయ్య, మాజీ సర్పంచ్ లు సుంకరి.నర్సింలు, గట్టయ్య,మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ ,గ్రామ పార్టీ అధ్యక్షుడు కుసంగి సత్యనారాయణ గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ షకీర్ అహ్మద్,మండల మండల సోషల్ మీడియా ఇంచార్జ్ ఎంబీపూర్. మహేష్, మాజీ వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ అభ్యర్థులు ,పార్టీ శ్రేణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపు,అంగన్ వాడి కేంద్రాలను ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ కు వినతి పత్రం అందజేసిన నందమూరి నగర్ వాసులు



వస్తావ తెలంగాణ : కంటోన్మెంట్ 13/వార్డు 6 నందమూరి నగర్ లో రేషన్ షాపు, అంగన్ వాడి కేంద్రాలను ఏర్పాటు చేయించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ను శుక్రవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ ప్రాంత వాసులు వినతి పత్రం అందజేశారు.ఎన్నో ఏళ్ళుగా నందమూరి నగర్ వాసులు రేషన్ షాపు,అంగన్ వాడి కేంద్రం లేక అవస్థలు పడుతున్నారని, దూర ప్రాంతాలకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవాల్సి వస్తుందని,అంగన్ వాడి కేంద్రం లేకపోవడం వల్ల చిన్న పిల్లలను దూర ప్రాంతాలకు పంపలేక పిల్లలకు పోషకాహారం అందించలేక పోతున్నామని ఆ ప్రాంత వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి త్వర లోనే నందమూరి నగర్ లో రేషన్ షాపు, అంగన్ వాడి కేంద్రాలు ఏర్పాటు అయ్యేలా చూస్తానని వారితో చెప్పారు.

# వెంకటేశ్వర నగర ను స్వతంత్ర డివిజన్ గా ప్రకటించాలి



కూకట్ పల్లి డిసెంబర్ 12 (వాస్తవ తెలంగాణ) కూకట్ పల్లి సర్కిల్ వెంకటేశ్వర్ నగర్ కాలనీ నూతన డివిజన్ పేరుగా ఏర్పాటు చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి వెంకటేశ్వర నగర్ కాలనీ ప్రత్యేక చరిత్ర ఉందని కాలనీవాసులు అన్నారు హైదరాబాదు మున్సిపాలిటీ సమయంలోనే ఈ ప్రాంతం కౌన్సిలర్ స్థాయిలో ఉండేదని నివాసులు గుర్తుచేశారు. ఆ తరువాత జిహెచ్ఎంసి ఏర్పాటుతో వెంకటేశ్వర నగర్‌ను ఇతర కాలనీలతో కలిపి వివేకానంద నగర్ డివిజన్‌లో విలీనం చేశారని తెలిపారు. వెంకటేశ్వర నగర్‌లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నారని డివిజన్ పునర్వ్యవస్థీకరణలో అన్యాయం జరిగిందని కాలనీ వాసులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన నూతన డివిజన్ పునర్విభజనలో వెంకటేశ్వర నగర్ పేరును డివిజన్‌గా చేర్చకపోవడం పట్ల కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో వెంకటేశ్వర నగర్ బ్లాక్ కమిటీలు, టెంపుల్ కమిటీలు, అఖిలపక్ష నాయకులు మరియు కాలనీవాసులు కలిసి 'వెంకటేశ్వర నగర్ జేఏసీ'ని ఏర్పాటు చేశారు. వెంకటేశ్వర నగర్‌ను స్వతంత్ర డివిజన్‌గా ప్రకటించాలి అని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే, జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు జేఏసీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, హరినాథ్, శ్రీనివాస్ రెడ్డి,కుమారస్వామి, వెంకటస్వామి సాగర్, వెంకట్ కుమార్, వేముల ఆంజనేయులు, దుర్గ ప్రసాద్, లక్ష్మీ నరసయ్య, కొత్త సత్యనారాయణ, చందుసాగర్, ముకయ, మునీశ్వరరావు, సత్యనారాయణ యాదవ్, భీమ్రావు, బొమ్మ శ్రీధర్, ఓదెల రమేష్, రాగుల యాదగిరి, అరవింద్, రామ్ చందర్, శ్యాము, రేణుక, తదితరులు పాల్గొన్నారు

# రెండవ, మూడవ విడత ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు ) టీం వర్క్ తో అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా మొదటి విడత ఎన్నికలు సజావుగా ముగిసిందని...ఈ నెల 14,17 వ తేదీన జరిగే రెండు, మూడవ విడత ఎన్నికలను కూడా అదే రీతిలో జరిగేలా పని చేయాలనీ... జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.రెండవ, మూడవ విడత ఎన్నికల నిర్వహణ మీద ఎంపీడీవో, తహసీల్దార్, , ఇతర పోలింగ్ అధికారులతో కలెక్టర్ శుక్రవారం గూగుల్ మీటింగ్ ద్వారా రివ్యూ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.టీం వర్క్ తో అన్ని శాఖల సమన్వయంతో పనిచేశారని, మొదటి విడత పోలింగ్ విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి సహకరించిన అన్ని శాఖల సిబ్బందికి ముఖ్యంగా విద్యాశాఖ నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న టీచర్లకు జిల్లా పంచాయతీ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇదే స్పూర్తితో రెండవ, మూడవ విడత పోలింగ్ ముందు రోజుడిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను సరిగ్గా నిర్వహించాలని..చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణి జరగాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని, ఓటింగ్ కి సంబంధించి ఇచ్చే నివేదిక లన్ని పూర్తి సమాచారం తో ఉండాలన్నారు.ఈ అంశం మీద అక్కడ ఉండే పోలింగ్ అధికారులు ఓటర్ల కు తెలియజేయాలన్నారు.పోలింగ్ అయిపోగానే...రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు..కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్త గా జరగాలని.వేగవంతం గా జరిగేందుకు అవసరమగు సిబ్బంది ని నియమించుకోవాలన్నారు.ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే అయిపోవాలన్నా రుతహసీల్దార్,ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పని చేసి పోలింగ్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలన్నారు.

# బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ లను గెలిపించాలి

**- మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి(( ఆంజనేయులు) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మీద ,పరిపాలన పట్ల అవగాహన లేకపోవడం ద్వారా రాష్ట్రం కుంటుపడుతుందని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆరోపించారు.గ్రామపంచాయతీ రెండో విడత సర్పంచి ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు,మాజీ ఎమ్మెల్యే, పద్మ దేవేందర్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ఇల్లు తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మెదక్ మండలం ఖాజిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నిరుడు దుర్గయ్యను కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఖాజిపల్లి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారని చూపించాలంటే ఇక్కడ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.6 గ్యారంటీలు, 420 హామీలను ఇవ్వకుండా నమ్మించి ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన వల్ల రాష్ట్ర ప్రజలు ,పల్లెలు ఆగమవుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్ 10 ఏళ్ల పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తామని రుణమాఫీ చేయలేదన్నారు.అలాగే వృద్ధులకు 4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి 24 నెలలు గడిచిన ఇవ్వలేదనీ పేర్కొన్నారు. 24 నెలల్లో వృద్ధులకు ఇవ్వాల్సిన 48 వేల రూపాయలు ప్రతి ఒక్క వృద్ధునికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చినంక ఓట్లు అడగాలనీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఎమ్మెల్యే పదవినీ త్యాగం చేసి రాష్ట్ర సాధన కోసం కృషి చేశామని పేర్కొన్నారు. గెలిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల తరపున ఉంటూ గ్రామంలో ఉన్న సమస్యల కోసం పాటుపడతామని ఈ సందర్భంగా తెలిపారు. జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో, వచ్చే ఎంపిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి దెబ్బ పెట్టాలని ఓటర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, మెదక్, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కిష్టయ్య,నాయకులు వెంకట్ రావు, నాగులు, బాలయ్య కిషన్, సిద్దు, శ్రీకాంత్ యాదగిరి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# కూకట్ నూతన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా జె. తిమ్మప్ప



కూకట్ పల్లి డిసెంబర్ 12 (వాస్తవ తెలంగాణ) కూకట్ పల్లి నూతన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా జె. తిమ్మప్ప శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ముత్తు యాదవ్ రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ కు బదిలయ్యారు. ఆయన స్థానంలో ఆల్వాల్ పోలీస్ స్టేషన్లో డిఐగా విధులు నిర్వహిస్తున్న తిమ్మప్ప కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తిమ్మప్ప మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు ఉన్న నెరుగ సంప్రదించాలని ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తా అని తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ కు టిడబ్ల్యూజెఎఫ్ వినతి

**- వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించండి: టిడబ్ల్యూజేఎఫ్**



మేడ్చల్/ కుత్బుల్లాపూర్(ప్రతినిధి) మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కు టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ జిల్లా టీడబ్ల్యూజెఎఫ్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కట్టెల మల్లేష్, గడ్డమీది అశోక్ లు మాట్లాడుతూ... మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదని వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యంతో బాధపడుతున్నారు వారికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. వయస్సు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. విద్యాశాఖ అధికారులు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య అందించాలని తెలిపారు. చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ఎమ్ప్యానల్ మెంట్లో చేర్చాలి, వ్యాపార ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ సౌకర్యాలు కల్పించాలని వివరించారు. రాష్ట్రంలో జిల్లాల్లో మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యలపై మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పందించి మా పరిధిలో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మిగతా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ గుప్తా,టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కావలి మోహన్, సహాయ కార్యదర్శి పి.శంకర్, చిన్న బాబు, రఫీ ఉద్దీన్ ఖాద్రి, ఎస్ ఆర్ కె న్యూస్ ఛానల్ చైర్మన్, రమేష్, కొండల్ రెడ్డి, పర్వీజ్ అహ్మద్, డి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 14న టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలి

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) జిల్లా 3వ మహాసభలను ఈనెల 14వ తేదీన ఉదయం 10 గంటలకు మల్కాజ్గిరి లోని నేరేడ్మెట్ లోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ జి హరిప్రసాద్, కో కన్వీనర్ పి మల్లేష్ ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలో జర్నలిస్టుల ఇంటి స్థలాలు, హెల్త్ స్కీమ్, ప్రమాద బీమా, అక్రిడేషన్ కార్డులు తదితర అం శాలపై చర్చిం చనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొని, నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ మేడ్చల్ జిల్లా మహాసభకు టీడబ్ల్యూజెఎఫ్ అడహక్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పిల్లి రాంచందర్, టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ ఎస్ కె సలీమా, ప్రజా ప్రతినిధులు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. జిల్లాలోని జర్నలిస్టులందరూ హాజరై ఈ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

## సదాశివపేటలో నవోదయ ప్రవేశ కేంద్రం పరిశీల మండల విద్యాధికారి ఎన్ శంకర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట 6 వ తరగతిలో ప్రవేశం కోసం జవహర్ విద్యాలయం సమితి నిర్వహించే ప్రవేశ పరీక్షకు సంబంధించి స్థానిక సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలను సదాశివపేటను మండల విద్యాధికారి శంకర్ పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.నవోదయ ప్రవేశ పరీక్షలు 13.12.2025 న ఉదయం 11:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1.30 వరకు ఉంటాయని, విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విధులు నిర్వహించే ఇన్విజిలేటర్ లతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేస్తూ విధి నిర్వహణలో సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో చీఫ్ సూపరిండెంట్ బి .వినయ్ కుమార్,సిబంది పాల్గొన్నారు

## సిపిఐ మాజీ మండల కార్యదర్శి సునీత గారి రెండోవర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సిపిఐ



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ కార్యదర్శి అనసూయ యాదవ్ సదాశివపేట.సిపిఐ మాజీ మండల కార్యదర్శి టీ సునీత గారి రెండో వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులుఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి అనుసుజ యాదవ్ బి కేఎంయు నాయకురాలు తుమ్మపుడి బజ్జమ్మ4 తుంగ సంయుక్తంగా మాట్లాడుతూ సునీత గారి ఆకస్మికమరణం మాకు మా పార్టీకి తీరని లోటు లాంటిదని పేర్కొన్నారు. ఆమె హాయంలో కార్మిక వర్గానికి కర్షక వర్గానికి అనేక సేవలు అందించారు ఈ ప్రాంతంలో పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆమె ఏ లోకాల ఉన్న ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఆమె ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి పార్టీకి అంకితవాహతో పనిచేసి మండల కార్యదర్శి స్థాయికి ఎది. మనమందరము ఆమె ఆశ సాధకు సాధన కోసం కృషి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సాదిక్ అలీ. పూలమ్మ .బిపాషా. దేవి. రహిమబీ రాజమ్మ. రఫీ బికే యం యు నాయకులు ముంగి రమేష్ చాకలి సంధ్య. మహిళ సమాఖ్య నాయకులు ఆర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## బాలాజీ నాగర్ లో యువకుడి మిస్సింగ్



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా బాలాజీ నగర్, మహంకాళి టెంపుల్ చెందిన బానోతు బద్రి తండ్రి,మంగతా వయస్సు :20 ఇయర్స్ వ్యాపారం: ప్రైవేట్ ఎంప్లాయ్ గత కొద్దికా లంగా బాలాజీ నగర్ లో నివసిస్తూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. తేదీ 07 .12. 2025 రోజు ఉదయం 10.00 గంటలకు ఉద్యోగానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్ళాడు .తర్వాత మరల ఇంటికి తిరిగి రాలేదు.దీంతో అతని తండ్రి అయిన మంగతా ఆఫీసులో వాకబు చేసిన ,చుట్టుపక్కల మరియు బంధువులు ఇళ్లలో వెతికిన ఎక్కడా కనబడలేదు .మరియు అతని ఫోన్ కూడ స్విచ్ ఆఫ్ వస్తుంది.కావున బద్రి తండ్రి గారైనా మంగత ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అని పోలీసులు అధికారులు ఒక ప్రకటన లో తెలిపారు.

## పుట్టిన ప్రతి ఆడబిడ్డకు 10 వేలు డిపాజిట్..సర్పంచ్ అభ్యర్థి హామీ



**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//** ప్రతి కుటుంబంలో పుట్టిన ఆడబిడ్డ పై పోస్ట్ ఆఫీస్ లో 10 వేలు డిపాజిట్ చేయడం జరుగుతుందని బిజెపి సర్పంచ్ అభ్యర్థి ప్యాట విజయ రామ గౌడ్ తెలిపారు. నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట లో బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి ప్యాట విజయ రామ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రాథమిక పాఠశాల శిధిల వ్యవస్థలో ఉందని ప్రహరి గోడ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాము సర్పంచ్ గా గెలిస్తే ప్రాథమిక పాఠశాలను నూతనంగా నిర్మించి ప్రహరీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా అండర్ డ్రైనేజ్ వేస్తామని, ప్రతి ఆడబిడ్డ పెళ్లికి బిజెపి నాయకుల సహకారంతో పూస్తే మెట్టెలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని వీధి దీపాలు ప్రతి చోట ఏర్పాటు చేస్తామని అన్నారు. బిజెపి సర్పంచ్ గెలిచినా గ్రామపంచాయతీకి 25 లక్షలు ఇస్తామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రకటించారని తమను గెలిపిస్తే ఆ డబ్బుతో గ్రామంలో మరెన్నో అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు. తమను భారీ మెజా రిటీ గెలిపిస్తే బిజెపి అండతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

# షాహీ ఎక్స్ పోర్ట్స్ కంపెనీ యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.తీవ్రంగా హెచ్చరించినా

**- సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి నారాయణ.**

**- రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే మహిళా కార్మికుల సమస్యను పట్టించుకోవాలి**

**- కె. నారాయణ, సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి**





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం నాచారం పారిశ్రామిక వాడలోని షాహి ఎక్స్పోర్ట్ గార్మెంట్స్ లిమిటెడ్ కార్మికుల చేపట్టిన 5వ రోజు నిరసన ధర్నా కార్యక్రమానికి సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి నారాయణ విచ్చేసి పూర్తి మద్దతు, సంఘీభావంను ప్రకటించారు. యాజమాన్యం స్పందించక పోతే తాట తీస్తామని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ. నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీఎస్ బోస్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి,కె. ధర్మేంద్ర, రచ్చ కిషన్, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్ ఇతర ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

# బిజెపి నేత ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కృషితో నెరవేరిన షాహి ఎక్స్పోర్ట్స్ కంపెనీ మహిళా కార్మికుల డిమాండ్లను పరిష్కరించే దిశగా అడుగులు





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం (ఐ డి ఎ నాచారం ఇండస్ట్రీ ఏరియా) కంపెనీలో పని చేసే దాదాపు 2000 మంది మహిళా కార్మికులు తమ డిమాండ్ల కొరకై చేపట్టిన ధర్నాలో గత 5 రోజులుగా సంపూర్ణ మద్దతు పలుకుతూ బైఠాయించి వారితోపాటు ధర్నాలో కూర్చుని మహిళల కార్మికుల డిమాండ్ వేతనం వెంటనే పెంచాలని వారికి ఉద్యోగ భద్రత ఇతర డిమాండ్ నెరవేర్చాలని కంపెనీ ఎదుట వారికి అండగా ఉప్పల్ బిజెపి మాజీ శాసనసభ్యులు జాతీయ నాయకులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ధర్నా దీక్షలో కూర్చోవడం జరిగింది. మహిళా కార్మిక డిమాండ్లు నెరవేర్చేంతవరకు ధర్నా విరమించేది లేదని తేల్చి చెప్పడంతో ఎట్టకేలకు కంపెనీ యాజమాన్యం మహిళా కార్మికుల డిమాండ్లకు ఒప్పుకోవడం జరిగింది. ఈరోజు 5వ రోజు తమ డిమాండ్లు సఫలం కావడ ంతో మహిళా కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తూ గత ఐదు రోజులుగా మా వెన్నంటే ఉండి మా న్యాయమైన హక్కులు కంపెనీ ఒప్పుకునే విధంగా కృషి చేసిన శ్రీ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ టీం నాయకులు ఎం. లక్ష్మణ్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ డి. బాలచందర్, జిల్లా నాయకులు పోతాగాని గోపాల్ గౌడ్, రావుల బాలకృష్ణ, మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, రవీంద్ర సాగర్, మహేశ్వర్ రెడ్డి, అపర్ణ గౌడ్, మంజుల సుజత ఇతర సీనియర్ బిజెపి నాయకులు పాల్గొన్నరు.

# బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ హెచ్ ఎం డి ఎ బాగాయత్ లో కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలలో శుక్రవారం ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మరియు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయానికి వచ్చిన పరమేశ్వర్ రెడ్డి కి అర్చకులు ,దేవాలయ కమిటి సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కాలభైరవ స్వామి దేవాలయం లో నిర్వహించిన బ్రహ్మోత్సవాలలో పాల్గొ న్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో పూజల ప్రభాకర్ ,ఈగ సంతోష్ ముదిరాజ్,నిధానకవి సుధాకర్ ,షమీర్పేట్ వినోద్ రెడ్డి, కాంచమీది శివయ్య ముదిరాజ్,తెల్కల మోహన్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభాకర్ రెడ్డి,రమాకాంత్ రెడ్డి,షమీర్పేట్ రాకేష్ రెడ్డి ,మంద మురళీకృష్ణ రెడ్డి,ఉపేందర్ రాజు,రెడ్డి సంజీవ్ రెడ్డి,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,ఎల్లారి నర్సింహ రెడ్డి,లెక్కల అంజి రెడ్డి,దేవి రెడ్డి,బొమ్మ రత్నం,బీమ్ సేన్,ఉపేందర్ యాదవ్, తుమ్మల రాజేందర్ రెడ్డి,అలుగులు అనిల్ కుమార్, గరిదాస్ వెంకటేష్,సీసాల గణేష్,ప్రమోద, నాగూర్భాషా,పీరంభి,మమత రజిత పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీ కి జిహెచ్ఎంసిలో తీవ్ర అన్యాయం

**- నాగారం మున్సిపాలిటీ నీ రెండు డివిజన్లు గా ఏర్పాటు చేయాలి...**

**- బీజేపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ వినతి పత్రం.**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్)**
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ నీ రెండు డివిజన్లుగా విభజించాలని కోరుతూ, నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ నాగారం కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు గణపురం శ్యాంసుందర్ శర్మ మాట్లాడుతూ, విభజన ప్రక్రియ పూర్తిగా అసంబద్ధంగా, ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా నాగారాన్ని ఒకే డివిజన్గా చేయడం చాలా దారుణమని మండిపడ్డారు. సుమారు 70,000 పైగా ఓట్లు ఉన్న నాగారం మున్సిపాలిటీని ఒకే డివిజన్గా చేయడం బాధాకరమైన నిర్ణయం అని పేర్కొన్నారు.అలాగే నాగారం మున్సిపాలిటీకి ఆనుకుని ఉన్న గ్రామాలు పూర్తిగా గ్రామీణ వాతావరణంలో ఉండగా, అక్కడ సరైన డ్రైనేజీ, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు ఏమాత్రం లేవని తెలిపారు.కావున నాగారం మున్సిపాలిటీని రెండు డివిజన్లుగా విభజించి, రాంపల్లిని కేంద్రంగా తీసుకుని రాంపల్లి, కరీంగూడా, గోధుమకుంట, రాంపల్లి దాయారా, బోగారం గ్రామాలను కలుపుతూ ఒక డివిజన్గా చేస్తే పరిపాలన సౌలభ్యం కలుగుతుందని, ఆ గ్రామాల ప్రజలు రాంపల్లిని కేంద్రంగా చేసుకుని తమ కార్యకలాపాలు సులభంగా నిర్వహించగలరని తెలిపారు.ఈ ప్రాంతాన్ని రాంపల్లి డివిజన్గా నామకరణం చేయాలని, త్రేతాయుగంలో శ్రీరాములవారు ఈ ప్రాంతం మీదుగా కీసర గుట్టకు ప్రయాణించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయని, అందుకే రాంపల్లి అనే పేరు చారిత్రకంగా కూడా ఎంతో ప్రముఖమైందని పేర్కొన్నారు. ఈ చారిత్రక పేరును కొనసాగించేందుకు కొత్త డివిజన్ను రాంపల్లి డివిజన్గా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అందువల్ల ప్రభుత్వం ఈ ప్రతిపాదనను స్వీకరించి నాగారాన్ని రెండు డివిజన్లుగా చేస్తే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మునిగంటి సురేష్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దవరం లక్ష్మి, మాజీ ఎంపీటీసీ తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు రామారం బాలేష్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, మాజీ అధ్యక్షులు బుధవరం వేణుగోపాల్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కర్రా వెంకటేశ్వర్, కార్యవర్గ సబ్యులు తడిసినా సూర్యశేఖర్ రెడ్డి, జూపల్లి నరేష్,ఏనుగు మహేందర్ రెడ్డి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అనుక్షణం ప్రజా సమస్యలపై నిరంతరం కృషి

**- మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి కిరణ్ గౌడ్**





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్)** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం మల్లాపూర్ డివిజన్ లోని మల్లికార్జున్ నగర్ కాలనీ బాక్స్ డ్రెన్ ను పరిశీలించిన మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ సీనియర్ నాయకులు మక్తల బాలరాజ్ గౌడ్ వర్కింగ్ ప్రాసిడెంట్ కోయగూర బాలరాజ్ ,ఎస్ సి సెల్ అధ్యక్షులు మనోహర్ యాత్ అధ్యక్షులు జయంత్ మరియు కాలనీ అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డిదానజేయ, శేంకర్ వాసులు, పాల్గొన్నారు.

# శ్రీను కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఆర్టిస్ట్ యూనియన్.





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్. తార్నాక కంచర్ల శ్రీను దశదిన కార్యక్రమ నికి మేడ్చల్ మల్కాజ్గిరి ఆర్టిస్ట్ యూనియన్ తరపున శ్రీను కుటుంబానికి పదివేల రూపాయలు10,000/ ఆర్థిక సహాయం అందించారు.మేడ్చల్ మల్కాజ్గిరి ఆర్టిస్ట్ యూనియన్ శ్రీను కుటుంబానికి ఓదార్పు అందించి, అన్ని విధాలుగా, ఎల్లవేళల మా వంతు సహాయ సహకారలు అందజేయడం జరుగుతుంది అని యూనియన్ సభ్యులు బోరాసా తెలిపారు. శీనన్న కార్యక్ర మం కు సహకరించి అమూల్యమైన సమయం కేటాయిం చినందుకు మేడ్చల్ మల్కాజ్గిరి ఆర్టిస్టు యూనియన్ కు ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో అనిల్ ఆర్ట్స్ తరుణ్ ఆర్ట్స్ ,శమంత ఆర్ట్స్ , చంద్రమౌళి ఆర్ట్స్ ,రహీమ్ ఆర్ట్స్ ,కళ ఆర్ట్స్ ,సృజన్ ఆర్ట్స్ ,వంశీ ఆర్ట్స్ ,కృష్ణాఆర్ట్స్ బోడుప్పల్ ,బాలు డాన్సర్ లు పాల్గొన్నారు.

# రానున్నది మన ప్రభుత్వమే :ఎమ్మెల్యే చింత ప్రభాకర్







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సంవత్సరాల తరువాత ప్రజల ఆశీర్వాదంతో మన ప్రభుత్వమే, టి ఆర్ ఎస్ పార్టీ తిరిగి రానుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. తాజాగా ఎన్నికైన నూతన సర్పంచ్ లు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని కలిశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారువారిని శాలువాతో సన్మాంచి పుష్ప గుచ్చం అందజేశారుఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను కలసిన వెల్టూర్, గిర్మాపూర్, బొబ్బిలి గామ అనంతసాగర్, ఏటిగాడ్డ సంఘం ముందేవునిపల్లి శివన్న గూడెం నూతన సర్పంచులుప్రతి ఒక్కరూ అద్భుతంగా పని చేసి బి ఆర్ ఎస్ పార్టీపార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవడంపై వారిని ఎమ్మెల్యే అభినందించారు ప్రజల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి పని చేసిన విధానమే తిరిగి విజయం సాధించేందుకు దోహదం చేస్తుందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు.త్వరలో జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో తిరిగి ప్రభుత్వాన్ని స్థాపించనున్నామని తెలిపారు.ప్రజల ఆశీర్వాదమే మాకు బలం రానున్నది మన ప్రభుత్వమే అని వారు ధీమా వ్యక్తం చేశారుగ్రామాల అభివృద్ధికి తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. కార్యక్రమం లో మాజీ సీడీసీచైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎర్రగడ్డ విద్యుత్ స్టోర్‌లో తీవ్రంగా ట్రాన్స్ఫార్మర్లు మీటర్ల కొరత

**- స్టాక్ కొరతా లేక అవినీతా అంటూ ఆరోపణలు**
**వినియోగదారులలో పెరుగుతున్న ఆగ్రహం**









**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** ఎర్రగడ్డ విద్యుత్ స్టోర్ కార్యాలయంలో ట్రాన్స్ఫార్మర్లు, సింగిల్‌ఫేజ్ మీటర్ల కొరత గత కొంతకాలంగా తీవ్రరూపం దాల్చింది. 63 టాన్స్ఫార్మర్లు నెలల తరబడి స్టాక్‌లో లేవని అధికారులు చెబుతున్నప్పటికీ, ప్రజలు చెబుతున్న వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తిగా విభిన్నంగా ఉంది. స్టాక్ లేకపోవడం వలన పలు డివిజన్లలో విద్యుత్ సంబంధిత పనులు నిలిచిపోయి, వేలాది కుటుంబాలు, వందలాది వ్యాపారాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి.డబ్బులు ఇచ్చినవారికే సీక్రెట్‌గా సరఫరా చేస్తున్నారా?స్థానికుల తీవ్ర ఆరోపణలు సమాధానాలు మాత్రం 'స్టాక్ లేదు'ఎర్రగడ్డ స్టోర్‌లో అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయని వినియోగదారులు, కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. "డబ్బులు చెల్లించినవారికి మాత్రమే రహస్యంగా ట్రాన్స్ఫార్మర్లు ఇస్తున్నారు,""రాజకీయ నాయకుల ఫోన్ వచ్చిన వెంటనే మీటర్లు ఇస్తున్నారు."అని వారు స్థానిక ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. అధికారులను పలుమార్లు కలిసినా,"స్టాక్ లేదు%ొా% పైస్థాయి వద్దే సమస్య ఉంది"అనే ఒకే రకం సమాధానం రావడంతో ప్రజల్లో అసంతృప్తి మరింతగా పెరిగింది.డీడీలు కట్టినా సాధారణ ప్రజలు నెలల పాటు వేచి చూడటం తప్పడం లేదుకొత్త కనెక్షన్లు లేదా ట్రాన్స్ఫార్మర్ మార్పు ల కోసం డిమాండ్ డ్రాఫ్ట్‌లు చెల్లించిన ప్రజలు నెలల తరబడి ఎదురు చూస్తున్నారు. వారు అధికారులను నిలదీస్తే మాత్రం, 'సీరియల్ ప్రకారం వస్తుంది మీ వంతు వచ్చినప్పుడు ఇస్తాం"అనే మాటలతో తప్పించుకుంటున్నారని ప్రజలు మండిపడుతున్నారు. డీడీల జారీ, స్వీకరణ, ప్రాసెసింగ్‌లో పారదర్శకత లేకపోవడం నేపథ్యంగా అవకతవకల అనుమానాలు మరింత బలపడుతున్నాయి.

**ఎర్రగడ్డ స్టోర్ సరఫరా పరిధిలో పరిస్థితి దారుణం**

స్టాక్ కోసం వేచి చూస్తున్న ప్రాంతాలు: జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్, కొంపల్లి, పెట్ బషీరాబాద్, మేడ్చల్, అలియాబాద్, పరిసర ప్రాంతాలు...కొత్త కనెక్షన్లు, బూస్టర్ల ఏర్పాటు, లోడ్ పెంపులు, పాత ట్రాన్స్ఫార్మర్ మార్పులుఈ పనులన్నీ నిలిచిపోయాయి. పండుగలు, కార్యక్రమాలు, వ్యాపార అవసరాల సమయంలో విద్యుత్ సమస్యలు ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

**పారదర్శకత లేకపోవడంపై ప్రజల్లో ఆగ్రహం**

"ఎవరైనా సిఫార్సు చేస్తే వెంటనే మీటర్%ొా% లేదంటే నెలల తరబడి తిరుగుతూ ఉండాలి"అనే ఆరోపణలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. డిమాండ్ డ్రాఫ్ట్ వ్యవహారాల్లోనూ అవకతవ కలపై తీవ్రమైన అనుమానాలు ఉన్నాయి. స్టాక్ ఉన్నప్పటికీ కాగితాల్లో "లేకపోయినట్లుగా" చూపుతున్నారా? అధికారులపై ఈ ప్రశ్నలు గట్టిగా వినిపిస్తున్నాయి.

**పరిష్కారం ఎప్పుడు? ప్రజల్లో పెరుగుతున్న ఒత్తిడి**

స్థానికులు, కాంట్రాక్టర్లు, వ్యాపార వేత్తల డిమాండ్ ఎఅవసరమైన స్టాక్‌ను తక్షణం సరఫరా చేయాలి. పెండింగ్ కనెక్షన్లను వెంటనే క్లియర్ చేయాలి. అవినీతి ఆరోపణలపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరగాలి. డీడీ ప్రక్రియలో పారదర్శక వ్యవస్థ అమలు చేయాలి. స్టాక్ కొరతా? లేక అంతర్గత అవినీతా? ఏది ఏమైనా వాస్తవం తెలుసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మెదక్ జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలీస్ బందోబస్తు సిద్ధమని ఎస్ పి శ్రీనివాసరావు.



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు...** జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు ఎలాంటి ఘటనలు తవులేకుండా నిష్పక్షపాతంగా జరగడంలో పోలీసు అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని ఆయన ప్రశంసించారు.

ఈ నెల 14న శంకరంపేట్-ఆర్, చేగుంట, తూప్రాన్, మనోహరాబాద్, నార్సింగి, రామాయంపేట్, నిజంపేట్, మెదక్ మండలాల్లో జరగనున్న రెండో విడత ఎన్నికలకు సంబంధించి అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామని ఎస్పీ పేర్కొన్నారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు.పోలింగ్‌కు 44 గంటల ముందు నుంచి సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందని, అంటే 12-12-2025 సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్లు, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద పహారా బృందాలు, నిఘా బృందాలు, రూట్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్‌లను సిద్ధంచేశామని తెలిపారు. జిల్లాలో ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు 163 %దీమీూ% (144 సెక్షన్) అమల్లోకి వస్తుందని, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల లోపు ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదని చెప్పారు. పోలింగ్‌కు 44 గంటల ముందు ఏ విధమైన ప్రచార కార్యక్రమాలూ, ర్యాలీలూ, సమావేశాలూ పూర్తిగా నిషేధించబడ్డాయని, అలాగే ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలకు కూడా అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు.ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# సింగూర్ గ్రామంలోఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ నందు కంది శ్రీనివాస్




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలం సింగూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నంది కంది శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా.మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలు అందరూ వివిధ సంఘాలు మద్దతు తెలిపి నన్ను అధిక మెజారిటీతో గెలిపిస్తారని కోరుతున్నాను గ్రామ ప్రజలకు ఎల్లవేళలా సేవలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్ని సంఘాలు మద్దతు తెలుపుతున్నారు గ్రామంలో ఉన్న సమస్యలు గెలిచిన వెంటనే తప్పకుండా తీరుస్తానని అన్నారు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఋణపడి ఉంటానని అన్నారు అనంతరం నంది కంది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో హర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏదైతే హామీలు చేసిందో వాటిని తప్పకుండా సంపూర్ణంగా ప్రజలకు అందిస్తామని అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం దామో దామోదర్ రాజనరసింహ నాయకత్వంలో అన్ని గ్రామ పంచాయతీల ను అభివృద్ధి చేసుకోవడానికి కృషి చేస్తున్నామన్నారు ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలు సర్పంచ్ గా అధిక మెజార్టీతో గెలిపిస్తారని కోరుతున్నాను అన్నారు

# కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి అభివృద్ధి చూపిస్తా

**-: కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.**



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** కొండాపూర్ గ్రామకొండాపూర్ గ్రామ%శీ% అభివృద్ధి అభివృద్ధి జరగాలంటే కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని మనోహరబాద్ మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నూకల సాయిరాం యాదవ్ కోరారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల మద్దతుతో సర్పంచ్ ఎన్నికలలో తను చేస్తున్నట్లు తెలిపారు, తనపై నమ్మకం ఉంచి అభ్యర్థిగా ఎన్నుకున్న ప్రజలు మీ ఆశీర్వాదంతో సర్పంచ్ గెలుపు కోసం కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు, గ్రామ పరిధిలో పారిశ్రామిక వాడ ఏర్పాటు కావడంతో స్థానిక యువతకు ఉద్యోగ కల్పనకు పెద్దపీట వేసి కృషి చేస్తానని తెలిపారు, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకు నాయకుడిలా కాదు సేవకుడిలా పని చేస్తానని అన్నారు, అందుకు గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు.

# ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని తీర్చి దిద్దుతా : సర్పంచ్ అభ్యర్థి ఆకుల రవి

**- ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఘణపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఆకుల రవి ని ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి అని గురువారం రోజున ఇంటింటి ప్రచారం నిర్వహించరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలు అందరూ వివిధ సంఘాలు మద్దతు తెలిపి నన్ను అధిక మెజారిటీతో గెలిపిస్తారని గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామ ప్రజలకు నాయకుడిలా కాదు గ్రామ ప్రజలకు సేవకుడిలా సేవచేసే చేయడం కోసం మరొక సారి అవకాశం ఇస్తే అందుబాటులో ఉంటానని గ్రామంలో ఉన్న సమస్యలు గెలిచిన వెంటనే గ్రామంలో నెలకొన్న సమస్యలను తప్పకుండా తీరుస్తానని అన్నారు,మీ



అమూల్యమైన ఓటు ను ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఋణపడి ఉంటానని అన్నారు, ప్రజా ప్రభుత్వంలో హర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏదైతే హామీలు చేసిందో వాటిని తప్పకుండా సంపూర్ణంగా ప్రజలకు అందిస్తామని అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో గ్రామ పంచాయతీని మారింత అభివృద్ధి పథంలో తిసుకపోవడానికి కృషి చేస్తానన్నారు ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలు ఉంగరం గుర్తు కు ఓటు వేసి సర్పంచ్ గా ఆకుల రవి ని అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటిటి ప్రచారంలో ఓటర్లను ఓటు అభ్యర్ధించారు. గ్రామస్తులకు సేవకుడిలా పనిచేస్తానని అన్నారు.

# సర్కారు ఖజానాపై ముప్పేట దాడి



అవుటర్ రింగు రోడ్డు వరకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (కోర్ ఏరియా)గా చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియ భారీ అవకతవకలకు ఆస్కారం ఇచ్చింది. గతంలోనూ కేవలం ఖజానాకు ఆదాయం సమకూర్చుకునేందుకు ఎలాంటి పటిష్ట చర్యలు లేకుండా చేపట్టిన ఎల్ఆర్ఎస్ ఎలా అవినీతికి వేదికగా మారిందో ఇప్పుడు ఈ విలీన ప్రక్రియ కూడా అంతకంటే మించి అవకతవకలకు మార్గాన్ని సుగమం చేసింది. హైదరాబాద్ పరిధిలోకి ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, 30 మున్సిపాలిటీలను విలీనం చేయాలని ముందు నుంచి ప్రభుత్వం అనుకుంటున్నదే. విలీన దశలో పెద్ద ఎత్తున అక్రమాలకు ఆస్కారం ఉంటుందనే విషయం తెలిసినప్పటికీ దానిపై అటు సర్కారుగానీ ఇటు ఉన్నతాధికారులుగానీ ఏ మాత్రం దృష్టిసారించలేదు. విలీన ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత ఆయా స్థానిక సంస్థల్లోని దస్త్రాలను సమీపంలోని జీహెచ్ఎంసీ జోన్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇ
దే పెద్ద ఎత్తున అక్రమాలకు బాటలు వేసిందని ఓ సీనియర్ రిటైర్డ్ అధికారి తెలిపారు. వాస్తవానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చే ముందు అకస్మాత్తుగా దస్త్రాలను స్వాధీనం చేసుకోవడం, ఆన్‌లైన్‌లో సంబంధిత వెబ్‌సైట్‌లోని సేవలన్నింటినీ నిలిపివేసిన తర్వాత ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇందుకు భిన్నంగా పుష్కలమైన సమయం ఇవ్వడంతో ఆలోగా కార్పొరేషన్, మున్సిపాలిటీ అధికారులు రేయింబవళ్లు శ్రమించి 'సంతృప్తి'కరంగా సర్కారు ఖజానాకు గండి కొట్టడంతో పాటు అక్రమ నిర్మాణాలకు ఆస్కారం కల్పించారని సదరు రిటైర్డ్ అధికారి అన్నారు. అవకతవకలన్నీ పుష్కలంగా చేసిన తర్వాత ఆ దస్త్రాలను స్వాధీనం చేసుకోవడం ద్వారా ఒరిగే ప్రయోజనం ఏముంటుందని ప్రశ్నించారు.పగ్గాలులేని అవకతవకలు.విలీన ప్రక్రియ చివరి దశలో నగరం చుట్టూ ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లలో జరిగిన అక్రమాల తీరు చూస్తుంటే వీటిని విచారించేందుకు నెలల సమయం పడుతుందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అడ్డగోలుగా నిర్మాణ అనుమతులు ఇవ్వడం ఒకవంతైతే%ా% ఎడాపెడా ఓసీలు జారీ చేశారు. ఇంకొన్నిచోట్ల ఏకంగా నిధులను నాలుగు రోజుల్లోనే పంచుకు తిన్నారనే ఆరోపణలు ఉన్నాయి. మొక్కలు నాటడం వంటి పనులు మొదలు పారిశుధ్యం, రోడ్లు వేయడం వంటి పనులను టెండర్లు లేకుండా ఉండేందుకు లక్ష వరకు మాత్రమే అంచనాలు రూపొందించడంతో పాటు కమిషనర్లకు రూ.5 లక్షల వరకు అధికారిక వెసులుబాటును సైతం ఆసరాగా చేసుకొని కోట్లాది రూపాయల పనులను గంటల వ్యవధిలోనే రూపొందించడం, ఎంబీ రికార్డులు పూర్తి చేయడం, చెక్కులు ఇవ్వడం వంటి ప్రక్రియలన్నీ పూర్తి చేయడమంటే ఎంత పకడ్బందీగా ఖజానాకు గండికొట్టారో అర్థమవుతుంది.
ముఖ్యంగా కొందరు కమిషనర్ల మధ్యనే వీటికి సంబంధించి జరిగిన సంభాషణలు విస్తుగొలుపుతున్నాయని ఓ ఉన్నతాధికారి అన్నారు. తన పరిధిలో కేవలం 20 ఓసీలు మాత్రమే ఇవ్వగలిగానని, పక్క కార్పొరేషన్‌లో 50 వరకు ఇచ్చినట్లు తెలిసిందని ఓ కమిషనర్ బాధపడుతున్నారంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చని సదరు అధికారి వ్యాఖ్యానించారు.ఈ అక్రమాలపై ఆరోపణలు గుప్పుమనడంతో ప్రభుత్వం రాష్ట్రస్థాయి విజిలెన్స్‌ను విచారణకు పురమాయించింది. ఈ మేరకు గత నాలుగు రోజులుగా విజిలెన్స్ అధికారులు ఆయా కార్పొరేషన్లలోని దస్త్రాలను స్వాధీనం చేసుకుంటున్నారు. కొన్నిచోట్ల పాలకమండలి గడువు ముగిసిన తర్వాత నుంచి జరిగిన ప్రక్రియపైనా దృష్టిసారించినట్లు తెలిసింది. అయితే విచారణ అధికారులు వచ్చే ముందు ఆయా కార్పొరేషన్లలో చాలా మేరకు జాగ్రత్తపడినట్లు తెలుస్తున్నది. అయినప్పటికీ లోతుగా విచారిస్తే మాత్రం కచ్చితంగా అవినీతి బండారం బయటపడుతుందని అధికారులే చెబుతున్నారు.

# రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూరు శాతం ఓటింగ్లో ప్రజలు పాల్గొనాలి కలెక్టర్ రాహుల్ రాజ్.





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)**
ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ .
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 14వ తేదీన జరగనున్న 2వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మెదక్ కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నూరు శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రజలు ఓటింగ్ లో పాల్గొనాలని తెలిపారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. , పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారు లు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా సమైక్యగా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగిం చాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూనిసెంట్ స్కూల్‌లో ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమం

**- జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు కీలక సూచనలు**







**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
రహదారి భద్రతపై అవగాహన పెంచేందుకు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యూనిసెంట్ స్కూల్‌లో శుక్రవారం ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్లపై పాటించాల్సిన భద్రతా నియమాలు, చిన్నపిల్లలు వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమా దాలు, చట్టప రమైన పరిణామాలు వంటి అంశాలపై పోలీ సులు వివరించారు. అనవసర వేగం, సిగ్నల్స్‌ను పట్టించుకో కపోవడం, హెల్మెట్ సీట్‌బెల్ట్‌లు ఉపయోగిం చకపోవడం వంటి అలవాట్లు ఎలా ప్రాణాలకు ముప్పుగా మారుతాయో విద్యార్థులకు ఉదాహరణలతో తెలియజేశారు. అలాగే రోడ్డు దాటేప్పుడు జెబ్రా క్రాసింగ్ వినియోగం, ట్రాఫిక్ సూచనలను గౌరవించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ పౌరులైన విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాస్పృహ పెంపొందించడమే లక్ష్యమని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన స్కూల్ యాజమాన్యానికి పోలీసు శాఖ ధన్యవాదాలు తెలిపింది.

# నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ కు ప్రతిష్టాత్మకమైన ట్రస్మ ఇన్నోవేటివ్ స్కూల్ అవార్డు.





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం కాలనీ లో గల నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ కు ప్రతిష్టాత్మకమైన ట్రస్మా ఇన్నోవేటివ్ స్కూల్ అవార్డు 2025%-26%పురస్కారం లభించింది. యువతను ప్రేరేపించి భవిష్యత్తును ప్రకాశవంతం చేసే దిశగా స్కూల్ అందిస్తున్న వినూత్న బోధనా విధానాలు, సృజనాత్మకత, నాణ్యమైన విద్యా ప్రమాణాలు మరియు విద్యార్థుల నాయకత్వ లక్షణాల పెంపుకు చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేశారు.ఈ అవార్డు ప్రదాన కార్యక్రమంలో ట్రస్మ ప్రెసిడెంట్ మధుసూదన్ , ట్రెజరర్ రాఘవేంద్ర , జనరల్ సెక్రటరీ రమేష్ రావు పాల్గొని పురస్కారాన్ని అందజేశారు.ఈ అవార్డు మా స్కూల్ కు గర్వకారణమని, ఇది విద్యా సేవల్లో మరింత ముందుకు సాగడానికి ప్రేరణనిస్తుందని స్కూల్ కరస్పాండెంట్ ఎం.వై .రాజేష్ కుమార్ తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం తమ స్కూల్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు

# జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ కు టిడబ్ల్యూజెఎఫ్ వినతి

**- వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించండి: టిడబ్ల్యూజేఎఫ్**



**మేడ్చల్/ కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కు టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ జిల్లా టీడబ్ల్యూజెఎఫ్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కట్టెల మల్లేష్, గడ్డమీది అశోక్ లు మాట్లాడుతూ... మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదని వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యంతో బాధపడుతున్నారు వారికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు.వయస్సు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. విద్యాశాఖ అధికారులు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య అందించాలని తెలిపారు. చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ఎమ్ప్యానల్ మెంట్లో చేర్చాలి, వ్యాపార ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ సౌకర్యాలు కల్పించాలని వివరించారు. రాష్ట్రంలో జిల్లాల్లో మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యలపై మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పందించి మా పరిధిలో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మిగతా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ గుప్తా,టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కావలి మోహన్, సహాయ కార్యదర్శి పి.శంకర్, చిన్న బాబు, రహీం ఖాద్రి, రమేష్, కొండల్ రెడ్డి, పర్వీజ్ అహ్మద్, డి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించి కత్తెరను గెలిపించండి అభివృద్ధి చూపిస్తా

**- జీడిపల్లి సర్పంచ్ అభ్యర్థి- నర్సుగారి కృష్ణ**






**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్** :గ్రామాభివృద్ధికి పాటుపడేలా కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని మనోహరాబాద్ మండలం జీడీపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి నర్సుగారి కృష్ణ ముదిరాజ్ అన్నారు. జీడిపల్లి గ్రామంలో శుక్రవారం రోజున గ్రామంలో ఇంటింటికి ప్రచారలో తిరుగుతూ ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు, గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని యువతకు విద్య, ఉద్యోగ కల్పనకు సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని, గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ళు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో మహిళలు యువత, రైతులకు లబ్ది పొందాలంటే కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ముఖ్యంగా గ్రామ యువతకు ఉద్యోగలపై ప్రత్యేక ద్రుష్టి పెడతానని మరియు పరిశ్రమల లో పనిచేసే కార్మికులకు మేలు చేస్తానని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు.

# అభివృద్ధి కోసం కత్తెర కు ఓటు వేసి గెలిపించాలి

**- సర్పంచ్ అభ్యర్థి-చంద్రశేఖర్ ముదిరాజ్**





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** గ్రామాభివృద్ధికి పాటుపడేలా కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించి ఆశీర్వదించాలని మనోహరాబాద్ మండలం కొనాయిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ అన్నారు. కొనాయిపల్లి గ్రామంలో గురువారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఒక అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు, గ్రామంలోని విద్యార్థుల కు స్వంత నిధులతో బస్సు సౌకర్యం కల్పిస్తామని అన్నారు. అదే విధంగా నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని యువతకు విద్య, ఉద్యోగ కల్పనకు సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని, గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ళు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో మహిళలు యువత, రైతులకు లబ్ది పొందాలంటే కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ముఖ్యంగా గ్రామ యువతకు ఉద్యోగలపై ప్రత్యేక ద్రుష్టి పెడతానని మరియు పరిశ్రమల లో పనిచేసే కార్మికులకు మేలు చేస్తానని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

# కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి : సర్పంచ్ అభ్యర్థి మన్నే మాదవి నర్సింగరావు

**- కత్తెర గుర్తుకె మీ ఓటు ఓటు .**






**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ఇమాంపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మన్నే మాధవి నర్సింగరావు ల కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిలో ఒకడిగా ఉంట నాయకుడిలా కాదు సేవకుడిలా ఉండి గ్రామంలో నెలకొన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ప్రతి వీధిని సందర్శిస్తూ గ్రామంలో అవసరమైన చోట సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం బాగు చేయడం, ముఖ్యంగా మహిళలకు, వితంతు, వృద్ధాప్య, పెన్షన్లు, నిరుపేదలకు ఇండ్లు వచ్చేలా మంజూరుకు, ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు, వసతులపై సారి%శీ%చనున్నట్టు తెలిపారు, ముఖ్యంగా యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానని, అదనంగా వారికి క్రీడా సామాగ్రి అందించి వారి ప్రతిభను వెలికి తీసే విధంగా పనిచేస్తానని తెలిపారు, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం పదవి ఉన్నా లేకున్నా ఎల్లప్పుడు గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు, గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపే నాయకత్వం తనదేనని అందుకు ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అందుకు కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థించారు.

# ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆదరించండి

**- సర్పంచ్ అభ్యర్థి- మన్నె కళ్యాణ్.**





**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** గ్రామ అభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మనోహరాబాద్ మండలం కొనాయిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మన్నె కళ్యాణ్ ఓటర్లను కోరారు. గురువారం కొనాయిపల్లి లోసుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు, యువత తో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మన్నె కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారం తో చేస్తున్న అభివృద్ధికి తన వంతు గా గృమానికి సేవచేసె అవకాశం ఇవ్వాలని ఓటర్ల ను అభ్యర్తించారు. సర్పంచ్ గా పోటీ చేస్తూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పోటీలో నిలబడ్డానని అన్నారు, తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో నెలకొన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని దేవాలయాల నిర్మాణం కు,సీసీ రోడ్ల నిర్మాణం, గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఫిల్టర్ వాటర్ మిషన్ ఏర్పాటు చేయిస్తానని, ముఖ్యంగా గ్రామాభివృద్ధిలో ఎల్లప్పుడు ముందుండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తనని అన్నారు, ముఖ్యంగా యువకుల భవిష్యత్తు ఉద్యోగులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అందుకు తనకు ప్రతి ఒక్కరు మద్దతిస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

# సహనావవతు సహనౌ భునక్తు



ఆఫీసు నుంచి వస్తూనే నీరసంగా సోఫాలో చతికిలబడింది అంజలి. తోడికోడలి పరిస్థితి చూసి గబగబా వెళ్లి చల్లని నీళ్లలో ఓఆర్ఎస్ కలిపి తీసుకొచ్చి ఇచ్చింది కమల."ముందు ఇది తాగక్కా! కాస్త కుదుటపడుతుంది. కాసేపుండి వేడిగా టీ తాగుదువు గానీ" అంది."టీ వద్దు కమలా.. ఎర్ర ద్రాక్షలు తెచ్చిపెట్టు!" అంది అంజలి."ద్రాక్ష పళ్లా%ా% లేవక్కా! అయిపోయినట్టున్నాయి!" కమల తడబడుతూ అంది."అయిపోయాయా!? అదేమిటి. పొద్దున నేను వెళ్లేవేళకి ఉన్నాయే! నా కోసమని పాపం రాజీవ్ తను తినడం కూడా మానేశాడు!" నిష్ఠూరంగా అంది అంజలి.కమల మాట్లాడలేదు. నిశ్శబ్దంగా తల వంచుకుని కూచుంది"సరేలే! ఏం చేస్తాం? టీయే ప్రాప్తం అనుకుంటాను. అల్లం వేసి టీ పెట్టమని చెప్పు.. గిరిజకి!" అంటూ లేచి వెళ్లిపోయింది అంజలి.కమలకి ఎంత అణచుకున్నా ఆగని నిట్టూర్పు గుండె లోతుల్లోంచీ తన్నుకొచ్చింది"నెలకి పదిహేను వేలు ఇస్తానంటున్నాడు తమ్ముడు. నేను వద్దన్నా వినడం లేదు!" అంటూ రాజీవ్ చెప్పిన మాటకి కాస్త తేలికపడింది అంజలి."ఇవ్వనీ రాజీవ్! ధరలెలా మండిపోతున్నాయో నీకూ తెలుసు. అందులోనూ మనం కొనేవన్నీ ఖరీదైన ఆర్గానిక్ సరుకులు. వాళ్లు విడిగా కాపురం పెట్టుకుంటే ఇలాంటివి కొనగలరా? మనకి ఫుల్‌టైమ్ హెల్పర్ ఉంది కాబట్టి, కమల పని కూడా చెయ్యక్కర్లేదు. మనం వాళ్లకి ఏ గ్రేడ్ భోజనం, సదుపాయాలూ అందిస్తున్నప్పుడు పదిహేను వేలేమిటి.. పాతిక వేలైనా తీసుకోవచ్చు. తప్పు లేదు! విల్లా కోసం లోన్ పెట్టాం గుర్తుందా! అంచేత మనకి కూడా కమల-రాఘవ్ వచ్చిన నెల్లాళ్లకే అంజలి నెల తప్పింది. పెళ్లయి ఆరేళ్లవుతున్నా రాని గర్భం.. ఇప్పుడు రాఘవ్-కమల రావడంతోనే వచ్చిందంటూ వాళ్లిద్దరినీ పొగిడేశాడు రాజీవ్. అంజలి కూడా సంతోషాన్ని ప్రకటించింది. తమవల్ల మంచి జరిగినందుకు రాఘవ్-కమల ఆనందించారు.ఆ తర్వాత నెమ్మదిగా కమలకి పాట్లు మొదలయ్యాయి. అంజలి నెల తప్పిన దగ్గర్నించీ ఖరీదైన పళ్లూ, డ్రై ఫ్రూట్స్ తీసుకొచ్చి పెడుతున్నాడు రాజీవ్. కడుపుతో ఉన్న మనిషి తింటుంది గదా అని కమల గానీ, రాఘవ్ గానీ వాటి జోలికి వెళ్లేవారు కాదు. అది చూసి.. 'మీరు కూడా తినండి ఫర్వాలేదు' అంటూ రాజీవ్, అంజలి ఒకటికి రెండుసార్లు చెప్పారు. సరే! అంతలా చెబుతున్నారు గదా అని జిహ్వాచాపల్యం కొద్దీ ఎర్రటి ద్రాక్షపళ్లు తీసుకుని తింది కమల. రెండు కమలాలు తీసుకుని రాఘవ్‌కి జ్యూస్ చేసి ఇచ్చింది.ఆ సాయంత్రం ఇంటికొస్తూనే ద్రాక్షపళ్లు తగ్గిపోవడం చూసి చిరాకు పడింది అంజలి. తినండి ఫర్వాలేదని తను అన్నమాట కూడా మర్చిపోయింది. ముష్టి పదిహేను వేలు పడేసి ఇన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నారు%ా% ఇంకా పళ్లు కూడానా!? పప్పు ఉప్పు అంటే ఏమో%ా% పళ్ల ఖరీదేమైనా తక్కువా%ా% కివీ ఒక్కొక్కటి ముప్పై రూపాయలు. ఎర్ర ద్రాక్షలైతే పావుకిలో వందా నూటపాతికా. తనంటే సంపాదించుకుంటోంది. పైగా గర్భిణి. ఉత్తికుత్తినే వాళ్లకి పళ్లు కూడా సరఫరా చేస్తూంటే అయినట్టే! అనుకుంటూ%ా%"ఇదేమిటి ఇంత తక్కువున్నాయి.. ఇంకా బోలెడుండాలే%ా%" అంది కాస్త విసుగ్గా.ఆ మాట వింటూ, ఆ విసుగు చూస్త చప్పున.. 'నేనే తిన్నాను' అని చెప్పలేకపోయింది కమల. మరిక పళ్ల జోలికి వెళ్లకూడదని మాత్రం నిర్ణయించుకుంది. అయినా అంజలి అన్నీ లెక్క చూసుకోవడం మానలేదు.

ఇంట్లో ఉండేది ఐదుగురు. తాము నలుగురూ గాక, గిరిజ అనే పాతికేళ్ల ఆడమనిషి రోజూ పొద్దున్నే వచ్చి ఇంట్లో పని మొత్తం చక్కబెడుతుంది. ఆమె అంజలి దగ్గర దాదాపు మూడేళ్ల నుంచీ చేస్తోంది. పదో తరగతి దాకా చదువుకుంది. బంగారమైనా, బంగాళాదుంపలైనా దేనికీ కక్కుర్తి పడదనీ, చాలా నమ్మకస్తురాలనీ అంజలికి గిరిజ పట్ల ప్రత్యేకమైన అభిమానం. పళ్లు మొత్తం అయిపోయినా గిరిజని కల్లో కూడా అనుమానించదు. ఆమె అనుమానం ఎప్పుడూ కమల, రాఘవ్‌ల మీదే. ఖరీదైన ఆహారపదార్థాలు కొనుక్కునే స్తోమత లేనివాళ్లు, తమతో సమానంగా తినే హక్కున్నవాళ్లు గనుక అంజలి అనుమానపు చూపులు ఎప్పుడూ కమలని వెంటాడుతూనే ఉంటాయి. అప్పుడప్పుడూ రాఘవ్ వైపు కూడా ఓ నిశిత వీక్షణం విసురుతూ ఉంటుంది.చూపుల తూపులు గాక అప్పుడప్పుడూ అంజలి విసిరే వాగ్బాణాలకి నిప్పుల కుంపటి మీదున్నట్టే అనుభూతి చెందుతోంది కమల. అయినా ఆమెకి అంజలి మీద కోపం మాత్రం రాలేదు. అవును, అంత డబ్బు పెట్టి కొనుక్కునే వస్తువుని మరొకళ్లకి అప్పనంగా తినబెట్టడానికి ఎవరు మాత్రం ఇష్టపడతారు?! తమలాంటి మధ్యతరగతి మనుషులు రెండు పూటలా ఇంత కూరా అన్నం తింటున్నందుకే సంతోషించాలి గానీ, ఖరీదైన పళ్లు కొనుక్కునేంత సీనెక్కడుంది? పదిమందీ కొనుక్కునేవి చవగ్గా వచ్చే అరటిపళ్లు మాత్రమే. వాటితోనే తృప్తి పడాలంతే.

ఇలా రోజులు గడుస్తూ ఉండగా.. కమల కూడా నెల తప్పినట్టు తెలిసింది అంజలికి.

'మరింకేం%ా% పళ్ల బుట్టలు మరింత తొందరగా ఖాళీ అవుతాయి!' అనుకుంది మనసులోనే."కమలా! నువ్వు కూడా రోజూ పళ్లు తిను. నేను తీసుకొచ్చి పెడతాను. మొహమాటపడకు. నేను వాడికి కాదు, నీకే అన్నయ్యననుకో!" అంటూ అభిమానంగా మరదలికి చెప్పాడు.మరొక పదిహేను రోజులు గడిచాయి.కమల నాలుగు రోజులుండి వస్తానంటూ

"పొద్దున మీరు.. ఎక్కడెక్కడివాళ్లో హక్కుదారులమంటూ వచ్చి ఇల్లు దోచుకుపోతున్నారన్నారు. మీరు కమలమ్మని ఉద్దేశించే ఆ మాటలు అన్నారని నాకు అర్థమైంది. కానీ, మీరు అనుకుంటున్నది నిజం కాదమ్మా. కమలమ్మ ఎంత గొప్పదో%ా% ఎంత మంచిదో మీకు తెలీదు. చెబుతున్నా వినండి. నా మొగుడు పచ్చి తాగుబోతు. సంపాదించిందేదో ఆడి తాగుడుకే సరిపోతుంది. ఇక నాకేం పెడతాడు? పెళ్లయిన వెంటనే నాకు నెల తప్పింది. విపరీతమైన ఆకలేసేది. ఏవేవో తిందామని పిచ్చి కోరిక పుట్టేది. కానీ, తినడానికి డబ్బేది? నా పుట్టింటోళ్లు ఈ పక్కనే. మా అన్నయ్య బాగానే సంపాదిస్తున్నాడు. మా వదిన ఇరుగమ్మకీ పొరుగమ్మకీ గిన్నెల్లో పెట్టి అందిస్తుంది గానీ, నాకు పట్టెడన్నం పెట్టాలంటే మాత్రం ఏడ్చిపోతుంది. ఏ జంతికలో చేస్తే అలమర్లో పెట్టి తాళం వేసేది. అక్కడికీ ఒకటి రెండుసార్లు మా అమ్మ దొంగతనంగా నాకు తెచ్చిపెట్టి, కోడలి చేత 'దొంగ' అనిపించుకుంది. మొత్తం మీద ఆ తొమ్మిదినెలలూ నాకు సరైన తిండే లేదు. ఆపరేషన్ చేసి బిడ్డని తీశాక వాడు ఏడవలేదు. బతికున్న గుర్తుగా సన్నగా మూలిగి ఊరుకున్నాడు.. వీడే!" అంటూ లేచి మంచం మీదున్న బిడ్డ మీద కప్పిన దుప్పటి తీసింది గిరిజ.దాదాపు రెండడుగుల పొడవున ఎముకల పోగులా ఉన్న ఆ శాల్తీని చూడలేక భయంతో కళ్లు మూసుకుంది అంజలి.నిర్వికారంగా మళ్లీ బిడ్డ మీద దుప్పటి కప్పేసి వచ్చి కూచుంది గిరిజ."వాడి వయసెంతో తెలుసామ్మా%ా% నాలుగేళ్లు. నేను తిండి తినని కారణంగా లోపల బిడ్డ మెదడు ఎదగలేదంట. అంచేత వాడి బతుకంతేనని చెప్పేశారు డాక్టర్లు! గెంతుతూ తిరగాల్సిన పిల్లాడు, గట్టిగా ఏడవను కూడా ఏడవకుండా అలా మంచంలో పడి ఉంటే.. చూసి ఏడ్చీఏడ్చీ రాయినైపోయాను నేను. నా మొగుడు మాత్రం హాయిగానే ఉన్నాడు. ఈ పిల్లాడికి కనీసం రెండుపూటలా ఇన్ని పాలైనా పడదామని, చేతనైన వైద్యం చేయిద్దామని మీ దగ్గర పనిలో చేరాను. తినడానికి తిండి కూడా లేని పరిస్థితిలో మరింక పిల్లల్ని కనకూడదని నిర్ణయించుకున్నాను. కానీ, చీమూ రక్తం ఉన్న వెధవలం కదా! నాకు మళ్లీ కడుపొచ్చింది. ఇప్పుడు నాలుగో నెల. తొలిచూలు బిడ్డ కడుపున పడ్డప్పుడు ఎంత ఆనందించానో ఇప్పుడు అంతగా భయపడ్డాను. అబార్షన్ చేయించేసుకుందామని అనుకున్నాను. కానీ, ఇప్పుడు నాకంటూ సంపాదన ఉంది కదా%ా% అందుకని శుభ్రంగా తిని చక్కని బిడ్డని కనాలన్న ఆశతో గర్భాన్ని ఉంచుకున్నాను. ఆ క్షణం నుంచీ నేను చేస్తున్న పనేమిటో తెలుసామ్మా%ా% మీ ఇంట్లో ఆహారం దొంగతనంగా తీసుకుని తినడం.ముందుముందు అవసరాల కోసం జీతం దాచుకుని, మీ ఇంట్లో దొంగతనంగా పళ్లూ, పాలూ ఒకటేమిటి అన్నీ తింటున్నాను. నాకు ఇష్టం లేకపోయినా బిడ్డ కోసం తప్పదు అనుకుని తింటున్నాను. మామూలుగా అయితే నా దొంగతనం ఇట్టే బయటపడి పోయేదే. కానీ, ఇంట్లో కమలమ్మ ఉండటం వల్ల మీరు అవన్నీ ఆయమ్మే తింటోందని అనుకుంటున్నారు. నిజానికి ఆ తల్లి ఒక్క పండు కూడా నోటబెట్టడం లేదు. తను నెల తప్పిన దగ్గర్నించీ పెనిమిటి చేత అప్పుడప్పుడూ కొన్ని పళ్లు తెప్పించుకుని తింటోంది. అంతే కాదు, నా దొంగతనాన్ని ఆమె ఏనాడో పసిగట్టి నిలదీసింది. ఇదంతా ఆమెకీ చెప్పుకొని ఏడ్చాను. జాలిపడింది. 'నీకు ప్రసవం అయ్యేదాకా

# మెస్సీ మానియా హైదరాబాద్‌కు సాకర్ స్టార్



హైదరాబాద్, ఆట ప్రతినిధి: అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీభారత పర్యటనకు భారీ స్థాయిలో రంగం సిద్ధమైంది. జీవోఏటీ టూర్‌లో భాగంగా ఈనెల 13న మెస్సీ తొలుత కోల్‌కతాకు రానున్నాడు. మెస్సీకి ఉన్న ఆదరణను ద ృష్టిలో పెట్టుకుని దేశంలో కోల్‌కతాతో పాటు దక్షిణాన హైదరాబాద్, పశ్చిమాన ముంబై, ఉత్తరాన ఢిల్లీలో పర్యటన ఖరారైంది. మొదట కోల్‌కతా పర్యటనలో మెస్సీ తన పేరిట ఏర్పాటు చేసిన 70 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించనున్నాడు. ఆ తర్వాత యువ భారతి ఫుట్‌బాల్ స్టేడియంలో పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ, బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్‌ఖాన్, క్రికెట్ దిగ్గజం సౌరవ్ గంగూలీతో కలిసి మెస్సీ ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడనున్నాడు.ఆ తర్వాత సాయంత్రం హైదరాబాద్ చేరుకోనున్న ఈ స్టాకర్ స్టార్ రాత్రి 7 గంటలకు ఉప్పల్ రాజీవ్‌గాంధీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతాడు. ఫలక్‌నుమాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిక చేసిన అతిథులతో కలిసి మెస్సీ గడపనున్నాడు. ఈనెల 14న ముంబైలో క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా స్టేడియంలో పాడెల్ కప్, సెలెబ్రిటీలతో కలిసి సాకర్ మ్యాచ్, వాంఖడే స్టేడియంలో చారిటీ ఫ్యాషన్ షోలో మెస్సీ అభిమానులను అలరించనున్నాడు.ముంబై నుంచి 15న ఢిల్లీకి చేరుకోనున్న మెస్సీ..ప్రధాని నరేంద్రమోదీతో భేటీ కానున్నాడు. సాయంత్రం అరుణ్‌జైట్లీ స్టేడియంలో మినర్వా అకాడమీ ప్లేయర్ల సన్మానంలో పాల్గొననున్నాడు. మెస్సీ భారత పర్యటనను కోల్‌కతా కు చెందిన శతద్రు దత్తా ప్రధాన ప్రమోటర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇదిలా ఉంటే హైదరాబాద్‌లో జరిగే ఈవెంట్ కోసం ఇప్పటికే టికెట్లను డిస్ట్రిక్(జొమాటో) యాప్‌లో కొనుగోలుకు ఉంచారు. రూ 2వేల నుంచి మొదలుకుని 30 వేలుగా టికెట్ల ధరలు నిర?యించారు.ఒక్క ఫొటోకు 10 లక్షలుహైదరాబాద్ పర్యటనలో భాగంగా మెస్సీ సాకర్ ఫ్యాన్స్‌ను అలరించనున్నాడు. మెస్సీతో ప్రత్యేకంగా ఫొటో దిగాలనుకునే వారు రూ.10లక్షలు చెల్లించి అవకాశాన్ని సొంతం చేసుకోవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇందుకోసం 100 ప్రత్యేకమైన స్లాట్‌లను ఏర్పాటు చేశారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే సాకర్ మ్యాచ్‌లో సహచర ప్లేయర్లు రోడ్రిగో డీ పాల్, లుయిస్ సురెజ్‌తో కలిసి మెస్సీ బరిలో దిగనున్నాడు. 20నిమిషాలు జరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో సింగరేణి ఆర్ఆర్-9 టీమ్, మెస్సీ ఆల్‌స్టార్స్ తలపడనున్నాయి. షూటౌట్ సెగ్మెంట్‌లో పిల్లలకు మెస్సీ మెళకువలు నేర్పించనున్నాడు. ఉప్పల్ స్టేడియంలో మ్యూజికల్ కన్సర్ట్ ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. రాత్రికి హైదరాబాద్‌లో బస చేసే మెస్సీ..ఆదివారం ముంబైకి బయల్దేరి వెళ్లనున్నాడు.

# అమల్లోకి కొత్త కార్మిక చట్టాలు



కేంద ప్రభుత్వం ఇటీవల కొత్త కార్మిక సంస్కరణలను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. పాత వాటిని పునరుద్ధరించి కొత్త వాటిని ప్రవేశపెట్టింది. వీటి వల్ల అన్ని రంగాల్లోని ఉద్యోగులకు ఆర్థిక, సామాజిక భద్రత లభించనుంది. గిగ్ వర్కర్లకు కూడా ఇవి వర్తించనున్నాయి. పాత వాటిల్లో మార్పులు చేసి కొత్తగా తెచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లలో అనేక అంశాలపై ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. ఈ లేబర్ కోడ్‌లలో ఉద్యోగి జీతం నుంచి పీఎఫ్, ఇతర వెల్‌ఫేర్ స్కీమ్స్‌కు ఎక్కువ మొత్తంలో వాటా వెళ్లేలా నిబంధనలు ఉన్నాయని కొంతమందిలో అయోమయం నెలకొంది. దీని వల్ల టేక్ హోమ్ శాలరీ తగ్గుతుందనే వార్తలు వస్తున్నాయి. దీంతో కార్మిక శాఖ తాజాగా క్లారిటీ ఇచ్చింది.కొత్త కార్మిక సంస్కరణల వల్ల టేక్ హోమ్ శాలరీలో ఎలాంటి మార్పులు ఉండవని కార్మికశాఖ తెలిపింది. ఈ మేరకు తన ఎక్స్ అకౌంట్‌లో ఒక పోస్ట్ పెట్టింది. ఈపీఎఫ్‌కి సంబంధించి చట్టబద్ద వేతన పరిమితి రూ.15 వేలుగానే ఉంది. దీనిపై కొత్త లేబర్ కోడ్‌ల ప్రభావం అసలు ఉండదని స్పష్టతనిచ్చింది. రూ.15 వేల పరిమితికి మంచి మీరు కాంట్రిబ్యూట్ చేసుకోవాలంటే అది మీ వ్యక్తిగత విషయమని తెలిపింది. కంపెనీలు తప్పనిసరిగా ఈ పరిమితిని అమలు చేయాల్సిన అవసరం కూడా లేదంది. ఉద్యోగి, కంపెనీ మధ్య మ్యూచువల్ అండర్‌స్టాడింగ్‌ను బట్టి పెంచుకోవాలా.. వద్దా అనేది సొంత నిర?యమని చెప్పుకొచ్చింది. దీని వల్ల మీ టేక్ హోమ్ శాలరీలో ఎలాంటి మార్పులు లేవని పేర్కొంది.నెలకు రూ.60 వేల శాలరీ మీకు వస్తుదనుకున్నాం. పాత చట్టాల ప్రకారం ఈపీఎఫ్ ఉద్యోగి వాటా రూ.1800, కంపెనీ వాటా రూ.1800 పోతే రూ.56,400 టేక్ హోమ్ శాలరీ అందుతుంది. అయితే కొత్త లేబర్ కోడ్‌ల ప్రకారం ఈపీఎఫ్ గరిష్ట వేతన పరిమితిలో ఎలాంటి మార్పులు చేయలేదు. దీని వల్ల మీకు పాత విధానం ద్వారానే టేక్ హోమ్ శాలరీలో ఎలాంటి మార్పులు ఉండవని కార్మికశాఖ స్పష్టం చేసింది. దీంతో ఉద్యోగులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది.

# టీ20 ప్రపంచకప్ టికెట్ల సేల్ షురూ చేసిన ఐసీసీ



టీ20 వరల్డ్ కప్ 2026 కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ మెగా టోర్నీకి సంబంధించి ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ఒకవైపు టికెట్ల అమ్మకాలు మొదలైనప్పటికీ, మరోవైపు ఈ మ్యాచ్‌లను టీవీలో లేదా డిజిటల్‌గా ఎక్కడ ప్రసారం చేస్తారో ఇంకా స్పష్టత రాలేదు.ప్రసారకర్త విషయంలో గందరగోళం: సాధారణంగా వరల్డ్ కప్ వంటి పెద్ద టోర్నీలకు ప్రసారకర్తలు ముందుగానే ఖరారవుతారు. కానీ, 2026 టీ20 వరల్డ్ కప్ ప్రసార హక్కులకు సంబంధించి ఇంకా ఎటువంటి అప్‌డేట్ లేదు. భారీ మొత్తాన్ని డిమాండ్ చేయడం వల్ల జియోహాట్‌స్టార్ వెనక్కి తగ్గినట్లు సమాచారం. ఐసీసీ ఇంకా కొత్త ప్రసారకర్తను ఖరారు చేయాల్సి ఉంది.రూ. 100 కే టికెట్లు బుకింగ్ షురూ: ప్రసారకర్త విషయంలో సందిగ్ధత ఉన్నప్పటికీ, ఐసీసీ మాత్రం అభిమానులకు శుభవార్త చెప్పింది. టికెట్ల బుకింగ్‌ను అధికారికంగా ప్రారంభించింది. ఒక బర్గర్ ధర కంటే తక్కువకే, అంటే భారతదేశంలో టికెట్ ధరలు కేవలం రూ. 100 (సుమారు %వి%1.11) నుంచి ప్రారంభమవుతున్నాయి. శ్రీలంకలో ఇవి 1,000 నుంచి మొదలవుతాయి.బుకింగ్ ఎలా చేసుకోవాలి?:తమకు నచ్చిన మ్యాచ్, వెన్యూ లేదా టీమ్ ఆధారంగా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. 'బుక్ మై షో' టికెటింగ్ పార్ట్‌నర్‌గా ఉండే అవకాశం ఉంది.3. టోర్నీ విశేషాలు:ఈ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. మొత్తం 8 స్టేడియాల్లో మ్యాచ్‌లు జరుగుతాయి. 2026 ఫిబ్రవరి 7న టోర్నీ ప్రారంభం కానుంది. ముంబై వేదికగా జరిగే తొలి మ్యాచ్‌లో భారత్, అమెరికా తో తలపడనుంది. మొత్తం 20 జట్లను 4 గ్రూపులుగా విభజించారు. భారత్.. పాకిస్థాన్, యూఎస్ఏ, నెదర్లాండ్స్, నమీబియా జట్లతో ఒకే గ్రూపులో ఉంది.ఒక్కమాటలో చెప్పాలంటే, టీవీలో మ్యాచ్ ఎక్కడ చూడాలో తెలియకపోయినా, మైదానంలో చూసేందుకు మాత్రం తక్కువ ధరకే టికెట్లు అందుబాటులోకి వచ్చేశాయి!

# వాళ్లిద్దరి ఫామ్ ఆందోళనకరంగానే ఉంది కానీ



టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. గత కొద్ది కాలంగా ఫామ్ లేమితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సౌతాఫ్రికాతో జరిగిన రెండు టీ20ల్లోనూ పేలవ ప్రదర్శనే కనబర్చారు. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో సూర్య 5, గిల్ 0 పరుగులకే ఔటయ్యారు. వీరిద్దరి ఫామ్‌పై విమర్శలు వస్తున్న నేపథ్యంలో టీమిండియా సహాయ కోచ్ ర్యాన్‌టెన్ డస్కాటే.. కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఆస్ట్రేలియా పర్యటన చివరిలో గిల్ మనస్తత్వంలో మంచి మార్పులే వచ్చాయి. ప్రస్తుత సిరీస్‌లో గిల్ ఔట్ అయిన విధానానికి నేను పెద్దగా ఆందోళన చెందను. ఎందుకంటే తొలి టీ20లో మేమే ఆటగాళ్లను పవర్ ప్లేలో దూకుడుగా ఆడమని చెప్పాం. అయితే కటక్‌లో బ్యాటర్లకు అనుకూలించే పిచ్ కాదు. కాబట్టి ఆ మ్యాచులో గిల్ ఆట గురించి పెద్దగా మాట్లాడను. ఇక రెండో టీ20 విషయానికొస్తే.. ఈ 20 ఇన్నింగ్స్‌లో అతడు 12 సార్లు మూడో స్థానంలో, 8 సార్లు నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కి దిగాడు. వీటిల్లో పాకిస్తాన్ మీద చేసిన 47 పరుగులు, ఆస్ట్రేలియాపై సాధించిన 39 పరుగులు మినహా.. ఇంకా చెప్పుకో దగ్గ ప్రదర్శనలు అయితే లేవు. వీటిల్లో కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేకపోవడం గమనార్హం. సౌతాఫ్రికాతో జరిగిన కటక్ టీ20లో 12 పరుగులు, ముల్లాన్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లో కేవలం 5 పరుగులు మాత్రమే చేసి నిరాశపర్చాడు.ఇది కూడా సూర్య ప్రదర్శనపై ప్రభావం చూపుతుందని అభిమానులు విశ్లేషిస్తున్నారు. ప్రతిష్టా'త్మక టీ20 వరల్డ్ కప్ సమీపిస్తోన్న నేపథ్యంలో సూర్య వరుస వైఫల్యాలు టీమిండియాను కలవరపెడుతోంది. స్కై వీలైనంత త్వరగా ఫామ్ అందుకుని జట్టుకు కోరుకుంటున్నారు.బ్యాటర్ ఫామ్‌లో లేనప్పుడు మంచి బంతులకు కూడా కొన్నిసార్లు అలా జరుగుతుంది' అని ర్యాన్‌టెన్ అన్నాడు.ఆ నమ్మకం మాకుంది'గిల్ ఐపీఎల్‌లో దాదాపు 800 పరుగులు చేశాడు. మాకు అతడిపై నమ్మకం ఉంది. సూర్య కుమార్ విషయంలో కూడా అదే ద ృక్పథంతో ఉన్నాం. కెప్టెన్సీ పాత్రల విషయంలో మా ప్రణాళికలో ఇప్పటికే చాలా దూరం వెళ్లాం. నాణ్యమైన ఆటగాళ్లు, కెప్టెన్లకు మనం మద్దతు ఇవ్వాలి. బయటి నుంచి చూస్తే వాళ్ల పరిస్థితి, ఫామ్ కాస్త ఆందోళనకరంగానే కనిపిస్తుంది. కానీ వారు తిరిగి పుంజుకుంటారని మాకు ఆ ఇద్దరి విషయంలో పూర్తి విశ్వాసం ఉంది' అని ర్యాన్‌టెన్ వెల్లడించాడు.

# కస్టమర్లకు ఊరట వడ్డీ రేట్లు తగ్గించిన ఈ ఐదు బ్యాంకులు




ఆర్బీఐ ఇటీవల రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం తెలిసిందే. జీడీపీ వ ృద్ధి, ద్రవ్యోల్బణం తగ్గిన క్రమంలో వడ్డీ రేట్లను తగ్గిస్తూ ప్రజలకు తీపికబురు అందించింది. దీంతో బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి. 5 బ్యాంకులు తాజాగా నిర?యం తీసుకున్నాయి.రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రెపో రేటును 5.50 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. 25 బేసిస్ పాయింట్లను తగ్గిస్తూ తన సమావేశంలో నిర?యం తీసుకుంది. దీని వల్ల బ్యాంకులు కూడా లోన్లు, ఫిక్స్ డ్ డిపాజిట్లపై వడ్డీ రేటును సవరించాల్సి ఉంటుంది. దీంతో బ్యాంకులన్నీ వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి.రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రెపో రేటును 5.50 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. 25 బేసిస్ పాయింట్లను తగ్గిస్తూ తన సమావేశంలో నిర?యం తీసుకుంది. దీని వల్ల బ్యాంకులు కూడా లోన్లు, ఫిక్స్ డ్ డిపాజిట్లపై వడ్డీ రేటును సవరించాల్సి ఉంటుంది. దీంతో బ్యాంకులన్నీ వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి.ప్రస్తుతం ఐదు బ్యాంకులు ఆర్బీఐ నిర?యానికి అనుకూలంగా వడ్డీ రేట్లను తగ్గించి కస్టమర్లకు ఉపశమనాన్ని కలిగించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా లింక్డ్ లెండింగ్ రేటను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీని వల్ల అది 8.30 శాతం నుంచి 8.10కి పడిపోయింది. డిసెంబర్ 5 నుంచి ఈ రేట్లను అమల్లోకి తెచ్చింది.ప్రస్తుతం ఐదు బ్యాంకులు ఆర్బీఐ నిర?యానికి అనుకూలంగా వడ్డీ రేట్లను తగ్గించి కస్టమర్లకు ఉపశమనాన్ని కలిగించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా లింక్డ్ లెండింగ్ రేటను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీని వల్ల అది 8.30 శాతం నుంచి 8.10కి పడిపోయింది. డిసెంబర్ 5 నుంచి ఈ రేట్లను అమల్లోకి తెచ్చింది.ఇక ఇండియన్ బ్యాంక్ కూడా లెండింగ్ రేటను 8.20 శాతం నుంచి 7.95కి తగ్గించింది. ఇక మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బెస్ట్ లెండింగ్ రేటును 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి అమల్లోకి తెచ్చింది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా వడ్డీ రేట్లను 8.15 నుంచి 7.90 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి వీటిని అమలు చేస్తోంది.ఇక ఇండియన్ బ్యాంక్ కూడా లెండింగ్ రేటను 8.20 శాతం నుంచి 7.95కి తగ్గించింది. ఇక మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బెస్ట్ లెండింగ్ రేటును 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి అమల్లోకి తెచ్చింది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా వడ్డీ రేట్లను 8.15 నుంచి 7.90 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి వీటిని అమలు చేస్తోంది.కరూర్ వైశ్యా బ్యాంక్ కూడా ఆర్బీఐ నిర?యంతో %వీజూ=%ను 10 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర?యం తీసుకుంది. 9.55 నుంచి 9.45 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 7 నుంచి కొత్తవి అమల్లో ఉన్నాయిప. అటు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కూడా వడ్డీ రేట్లను తగ్గించి డిసెంబర్ 6 నుంచి అమలు చేస్తోంది.కరూర్ వైశ్యా బ్యాంక్ కూడా ఆర్బీఐ నిర?యంతో %వీజూ=%ను 10 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర?యం తీసుకుంది. 9.55 నుంచి 9.45 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 7 నుంచి కొత్తవి అమల్లో ఉన్నాయిప. అటు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కూడా వడ్డీ రేట్లను తగ్గించి డిసెంబర్ 6 నుంచి అమలు చేస్తోంది.బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడంతో కస్టమర్లకు లోన్లపై వడ్డీ రేటు తగ్గనుంది. దీని వల్ల ఈఎంఐలు కూడా తగ్గుతున్నాయి. అలాగే కొత్త తీసుకునే లోన్లపై వడ్డీ రేట్లు తగ్గుతుంది.బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడంతో కస్టమర్లకు లోన్లపై వడ్డీ రేటు తగ్గనుంది. దీని వల్ల ఈఎంఐలు కూడా తగ్గుతున్నాయి. అలాగే కొత్త తీసుకునే లోన్లపై వడ్డీ రేట్లు తగ్గుతుంది.


# ఆర్‌బీఐ మరో శుభవార్త తగ్గనున్న ఛార్జీలు ప్రజలకు బిగ్ రిలీఫ్




బ్యాంకింగ్ వినియోగదారులకు మేలు చేకూర్చేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిరంతరం కొత్త నిర?యాలు తీసుకుంటోంది. ఈ మేరకు ప్రజలకు మరో శుభవార్త తెలపనుంది. బ్యాంక్ అకౌంట్ల ఉన్నవారితో పాటు లోన్లు తీసుకునే వారికి ఊరట కల్పించింది. ఈ మేరకు త్వరలో అన్ని బ్యాంకులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై అన్ని బ్యాంకులు ఏదైనా సర్వీస్‌కు ఒకే ఫీజు వసూలు చేసేలా ఆర్‌బీఐ ప్రతిపాదనలు సిద్దం చేసింది. ఈ విషయమై అన్ని బ్యాంకులతో కీలక చర్చలు జరుపుతోంది. త్వరలోనే ఆర్‌బీఐ ఒక సర్వీస్‌కు అన్ని బ్యాంకులు ఒకేలా ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేసేలా కీలక మార్పులు అమల్లోకి తీసుకురానుందని తెలుస్తోంది.అన్నీ బ్యాంకుల్లో ఒకే ఫీ ఇప్పటివరకు బ్యాంకింగ్ సేవలు, లోన్లకు ప్రాసెసింగ్, ఏటీఎం, ట్రాన్సక్షన్, మెయింటనెన్స్, ఇతర ఫీజలు లాంటివి ఒక్కో బ్యాంక్ ఒక్కొలా వసూలు చేస్తున్నాయి. కొన్ని బ్యాంకులు తక్కువ ఫీజుతో సేవలు అందిస్తుండగా.. మరికొన్ని బ్యాంకులు అధిక మొత్తంలో కలెక్ట్ చేస్తున్నాయి. బ్యాంకింగ్ వినియోగదారులకు మెరుగైన సేవలు, పారదర్శకత తెచ్చేందుకు అన్ని బ్యాంకుల్లో ఒకే రకంగా ఫీజులు ఉండేలా కొత్త విధానాలు అమల్లోకి రానున్నాయి. ఒక్కొ బ్యాంక్ ఒక్కొలా ఫీజు వసూలు చేయడం వల్ల ప్రజలు పోల్చి చూసుకోవడం కూడా కష్టంగా మారింది. అంతేకాకుండా ఒక సేవ కోసం వివిధ పేర్లతో వివిధ మార్గాల్లో బ్యాంకులు కస్టమర్ల నుంచి అధిక ఫీజు వసూలు చేస్తున్నాయి. దీని వల్ల కస్టమర్లు పెద్ద మొత్తంలో ఫీజులు చెల్లించాల్సి వస్తోంది. వీటి భారం తగ్గించేందుకు అన్నీ బ్యాంకులు ఒకేలా వసూలు చేసేలా ఏకీక ృత విధానం ఆర్‌బీఐ తీసుకురానుందని సమాచారం. త్వరలోనే దీనిపై ప్రకటన వెలువడే అవకాశముంది.త్వరలోనే మార్గదర్శకాలుఇప్పటివరకు ప్రాసెసింగ్, ఇతర ఫీజులకు సంబంధించి ఒక విధానం లేకపోవడం వల్ల బ్యాంకులు ఇష్టారీతిగా కస్టమర్ల నుంచి వసూలు చేస్తున్నాయి. అదనపు ఛార్జీల వల్ల కస్టమర్లు నష్టపోతున్నారు. అదే ఒకే విధమైన ఫీజులు అమల్లోకి వస్తే బ్యాంకింగ్ వినియోగదారులకు లాభం జరుగనుంది. ఏ సేవకు ఎంత ధర అనేది కస్టమర్లకు కూడా తెలుస్తుంది. దీంతో వేరే బ్యాంకుతో పోల్చి చూసుకోవాల్సిన పని కూడా ఉండదు. బ్యాంకులతో చర్చలు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే దీనిపై ఆర్‌బీఐ నుంచి మార్గదర్శకాలు వస్తాయని చెబుతున్నారు.

# డాడీ' కంటే ముందే అల్లు అర్జున్ సినిమాల్లో నటించారు

ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఐకాన్ స్టార్‌గా వెలుగొందుతున్న హీరో అల్లు అర్జున్. 'పుష్ప' సినిమాతో జాతీయ అవార్డు గెలుచుకుని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. అయితే, ఆయన కెరీర్ ప్రారంభంలో హీరోగా ఎంట్రీ ఇవ్వకముందు, మెగాస్టార్ చిరంజీవి సినిమాలో ఒక డాన్సర్ పాత్రలో కనిపించారు. అదే 'డాడీ' సినిమా. ఆ సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించారు బన్నీ. అయితే, అంతకంటే ముందే అర్జున్ రెండు సినిమాల్లో నటించాడని చాలామందికి తెలియదు. ఇంతకీ డాడీ సినిమా కంటే ముందే బన్నీ కనిపించిన సినిమాలేవో చూద్దాం.డాడీ కంటే ముందు.అల్లు అర్జున్ పూర్తి స్థాయి హీరోగా 2003లో 'గంగోత్రి' సినిమాతో పరిచయమయ్యారు. ఆ సినిమా కంటే ముందు, 2001లో వచ్చిన చిరంజీవి సినిమా 'డాడీ'లో ఒక చిన్న డాన్స్ బిట్ చేశారు. అయితే, ఈ రెండు సినిమాల కంటే ముందు కూడా ఆయన బాల నటుడిగా రెండు సినిమాల్లో కనిపించారు. 1985లో వచ్చిన చిరంజీవిగారి 'విజేత' సినిమాలో బాల నటుడిగా బన్నీ సినిమా కెరీర్ మొదలైంది. ఆ తర్వాత 1983లో వచ్చిన మరో గొప్ప సినిమా 'స్వాతిముత్యం'లో కూడా బన్నీ బాల నటుడిగా కనిపించారు. ఈ రెండు సినిమాలు ఆయనకు నటుడిగా మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఆ తర్వాత దాదాపు 15 ఏళ్ల విరామం తీసుకున్న అల్లు అర్జున్, మళ్లీ 'డాడీ' సినిమాలో కనిపించారు.చిరంజీవి మాటతోనే డాడీలో ఛాన్స్!'డాడీ' సినిమాలో బన్నీ డాన్స్ చేయడం చాలా యాదృఛికంగా జరిగింది. ముందుగా ప్లాన్ చేయకుండా, అనుకోకుండా ఆ సినిమాలో నటించాల్సి వచ్చిందని బన్నీ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. "ఆ సమయంలో నేను పూర్తిగా డిస్కోటిక్ ప్రియుడిని. 'డాడీ' సినిమా షూటింగ్ జరుగుతుండగా, చిరంజీవిగారు నన్ను పిలిచి, 'ఒక చిన్న డాన్స్ బిట్ చేస్తావా?' అని అడిగారు. నేను ఆయన మాటలను కాదనలేకపోయా. అలా ఊహించని విధంగా 'డాడీ' సినిమాలో డాన్సర్‌గా కనిపించాను" అని అల్లు అర్జున్ తెలిపారు.ఆ సినిమాలో బన్నీ వేసిన క్రేజీ డాన్స్ స్టెప్పులకు చిరంజీవి కూడా ఫిదా అయ్యారు. అక్కడున్నవారంతా ఆశ్చర్యపోయి చప్పట్లతో హోరెత్తించారు. ఈ చిన్న సీన్‌లో ఉన్న కొద్ది సమయం కూడా బన్నీ తన అదుతేమైన డాన్సుతో మెప్పించారు. ఆ తర్వాత రెండేళ్లకే 'గంగోత్రి' సినిమాతో హీరోగా పరిచయం అయ్యారు.బాల నటుడిగా అడుగుపెట్టి, డాన్సర్‌గా మెగాస్టార్ ఆశీస్సులతో మెరిసి, ఆ తర్వాత ఐకాన్ స్టార్‌గా ఎదిగిన అల్లు అర్జున్ ప్రయాణం.. సినిమా రంగంలో టాలెంట్, హార్డ్ వర్క్‌కు బెస్ట్ ఎంగ్జామ్?పుల్?. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో తన తదుపరి సినిమా కోసం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్నారు



# కొత్త లగ్జరీ కారు కొన్న హీరో శర్వానంద్.

టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో శర్వానంద్ చేతిలో ప్రస్తుతం క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. ప్రస్తుతం సామజ వరగమన ఫేమ్ అబ్బరాబు దర్శకత్వంలో నారీ నారీ నడుమ మురారి సినిమా చేస్తున్నాడు శర్వా. ఇది వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు సంపత్ నంది దర్శకత్వంలో భోగి అనే పేరుతో ఓ మాస్ ఎంటర్ టైన్ చేస్తున్నాడీ ఛార్మింగ్ స్టార్. అలాగే బైకర్ సినిమా షూటింగ్ కూడా దాదాపు పూర్తయ్యింది. సినిమాల సంగతి పక్కన పెడితే తాజాగా శర్వానంద్ కొత్త కారు కొన్నాడు. సుమారు రూ. 2.5 కోట్ల విలువైన లెక్సస్ ఎల్ఎం 350 అనే అల్ట్రా లగ్జరీ ఎంపీవీని ఈ హీరో కొనుగోలు చేశాడు. బ్లాక్ కలర్‌లో ఉన్న ఈ లెక్సస్ ఎల్ఎం 350 కారు ఇప్పుడు లగ్జరీకి మారు పేరు. విమానంలోని ఫస్ట్-క్లాస్ క్యాబిన్‌ను తలపించేలా ఈ కారు ఇంటీరియర్స్ ఉంటాయి. 48 అంగుళాల భారీ ఎల్ఈడీ స్క్రీన్, పూర్తిగా వెనక్కి వాలే ఎయిర్‌లైన్ స్టైల్ రెక్టైనర్ సీట్లు, 23 స్పీకర్లతో కూడిన మార్క్ లెవిన్సన్ సౌండ్ సిస్టమ్ వంటి అదుతేమైన ఫీచర్లు ఈ కారులో ఉన్నాయి. ప్రయాణికుల సౌకర్యం కోసం మసాజ్ సీట్లు, చిన్న ఫ్రిజ్ వంటి సదుపాయాలు కూడా కల్పించారు. 2.5-లీటర్ పెట్రోల్-హైబ్రిడ్ ఇంజిన్‌తో ఇది రన్ అవుతుంది.శర్వానంద్‌కు లగ్జరీ కార్లంటే ఎంతో ఇష్టం. ఇప్పటికే అతని గ్యారేజీలో రేంజ్ రోవర్, బీఎండబ్ల్యూ ఐ7, ఆడి క్యూ5 వంటి ఖరీదైన లగ్జరీ కార్లు ఉన్నాయి. ఇప్పుడు లెక్సస్ ఎల్ఎం 350%ూ% కారు కూడా ఈ జాబితాలో చేరింది. శర్వానంద్ తన కొత్త కారును షోరూమ్ నుంచి ఇంటికి తీసుకువెళుతున్న వీడియో ఒకటి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో సల్వార్ డ్రెస్ లో, పోనీ టెయిల్‌తో చాలా స్టైలిష్‌గా కనిపించాడు శర్వా. దీనిని చూసిన నెటిజన్లు శర్వాకు అభినందనలు, శుభాకాంక్షలు చెబుతున్నారు.



# అలాంటి సీన్స్ చేయడానికి ఓకే కానీ లిప్ లాక్ అతడికి మాత్రమే

ఇప్పుడిప్పుడే టాలీవుడ్ ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకుంటున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. తాజాగా ఓ యంగ్ బ్యూటీ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. బోల్డ్ సీన్స్ గురించి మాట్లాడిన ఈ అమ్మడు.. లిప్ లాక్ సీన్స్ మాత్రం చేయనంటుంది. ఇంతకీ ఈ అమ్మడు ఎవరో తెలుసుకుందామా. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవడానికి ట్రై చేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. అందులో ఈ అమ్మడు ఒకరు. తెలుగు అడియన్స్ అందరూ ఆమెను ఎక్కువగా బజ్జీల పాప అని పిలుచుకుటారు. బ్యూటీకి యూత్ లో ఎక్కువగానే ఫాలోయింగ్ ఉంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవడానికి ట్రై చేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. అందులో ఈ అమ్మడు ఒకరు. తెలుగు అడియన్స్ అందరూ ఆమెను ఎక్కువగా బజ్జీల పాప అని పిలుచుకుటారు. బ్యూటీకి యూత్ లో ఎక్కువగానే ఫాలోయింగ్ ఉంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ?ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ కుషిత కల్లపు. 2023లో 'నీతోనే నేను' అనే సినిమాతో సినిరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో చంగురే బంగారు రాజా, మనోహరం వంటి సినిమాల్లో నటించింది. 2024లో బాబు బుల్‌షిట్ గై అనే సినిమాలో కనిపించింది.ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ కుషిత కల్లపు. 2023లో 'నీతోనే నేను' అనే సినిమాతో సినిరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో చంగురే బంగారు రాజా, మనోహరం వంటి సినిమాల్లో నటించింది. 2024లో బాబు (బుల్‌షిట్ గై) అనే సినిమాలో కనిపించింది.ఇటీవలే రాజ్ తరుణ్ సరసన చిరంజీవ చిత్రంలో నటించింది. ప్రస్తుంత 3 రోజెస్ అనే వెబ్ సిరీస్ చేసేందుకు రెడీ అయ్యింది. ఈ సిరీస్ ను డైరెక్టర్ మారుతి క్రియేటర్ గా వ్యహరించగా. నిర్మించారు. మాగీ దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సిరీస్ ప్రమోషనల్ కార్యక్రమాల్లో పాల్గొంటుంది. ఇటీవలే రాజ్ తరుణ్ సరసన చిరంజీవ చిత్రంలో నటించింది. ప్రస్తుంత 3 రోజెస్ అనే వెబ్ సిరీస్ చేసేందుకు రెడీ అయ్యింది. ఈ సిరీస్ ను డైరెక్టర్ మారుతి క్రియేటర్ గా వ్యహరించగా.. నిర్మించారు. మాగీ దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సిరీస్ ప్రమోషనల్ కార్యక్రమాల్లో పాల్గొంటుంది. బోల్డ్ సీన్స్ చేయడానికి రెడీగా ఉన్నారా అని యాంకర్ అడగ్గా.. లిప్ లాక్ సీన్స్ మాత్రం చేయనని.. బోల్డ్ సీన్స్ చేసేందుకు ఓకే అని చెప్పుకొచ్చింది. లిప్ లాక్స్ కి ఇంట్లో వాళ్లు ఒప్పుకోరని, తనకి కూడా అలాంటివి చేయడం ఇష్టం లేదని చెప్పుకొచ్చింది. బోల్డ్ సీన్స్ చేయడానికి రెడీగా ఉన్నారా అని యాంకర్ అడగ్గా.. లిప్ లాక్ సీన్స్ మాత్రం చేయనని.. బోల్డ్ సీన్స్ చేసేందుకు ఓకే అని చెప్పుకొచ్చింది. లిప్ లాక్స్ కి ఇంట్లో వాళ్లు ఒప్పుకోరని, తనకి కూడా అలాంటివి చేయడం యానిమల్ సినిమాల్లో తృప్తి చేసిన పాత్రకు ఎంత పేరొచ్చినా తాను మాత్రం అటువంటి క్యారెక్టర్స్ చేయనని అంటుంది. భవిష్యత్తులో ఏదోక రోజు పెళ్లి చేసుకుంటానని.. తన భర్తకు మాత్రమే లిప్ లాక్ ఇస్తానని అంటుంది. '3 రోజెస్' సీజన్-2 డిసెంబర్ 13వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.యానిమల్ సినిమాల్లో తృప్తి చేసిన పాత్రకు ఎంత పేరొచ్చినా తాను మాత్రం అటువంటి క్యారెక్టర్స్ చేయనని అంటుంది. భవిష్యత్తులో ఏదోక రోజు పెళ్లి చేసుకుంటానని.. తన భర్తకు మాత్రమే లిప్ లాక్ ఇస్తానని అంటుంది. '3 రోజెస్' సీజన్-2 డిసెంబర్ 13వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కాను



# అప్పుడు న్యూస్ యాంకర్ ఇప్పుడు ఒకొక్క సినిమా రూ. 20కోట్లు



నెట్టింట సినిమా హీరోయిన్స్ కు సంబంధించిన ఫోటోలు వైరల్ అవ్వడం సర్వసాధారణం.. స్టార్ హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తూ ఉంటారు. అలాగే హీరోయిన్స్ కు సంబంది ంచిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి .నెట్టింట సినిమా హీరోయిన్స్ కు సంబంధించిన ఫోటోలు వైరల్ అవ్వడం సర్వసాధారణం.. స్టార్ హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తూ ఉంటారు. అలాగే హీరోయిన్స్ కు సంబంది ంచిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక పైన కనిపిస్తున్న అందాల భామను కనిపెట్టారా.? సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది.నెట్టింట సినిమా హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు వైరల్ అవ్వడం సర్వసాధారణం.. స్టార్ హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తూ ఉంటారు. అలాగే హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక పైన కనిపిస్తున్న అందాల భామను కనిపెట్టారా.? సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది.ఈ భామ సౌత్ సినిమాల్లో పవర్ ఫుల్ హీరోయిన్ గా మారిపోయింది. ఒకదాని తర్వాత ఒకటి అదుతేమైన పాత్రలు చేస్తూ స్టార్ గా రాణిస్తుంది. అత్యధిక పారితోషికం తీసుకునే సౌత్ నటీమణులలో ఆమె ఒకరు. తెలుగు తమిళ్ సినిమాలతో పాటు ఇటీవలే బాలీవుడ్ లోకి కూడా అడుగు పెట్టింది. రీసెంట్ గా ఆమె నటించిన సినిమా ఏకంగా 1000కోట్లకు పైగా వసూల్ చేసి రికార్డ్ క్రియేట్ చేసింది. ఇంతకు ఆ చిన్నారి ఎవరంటే.ఈ భామ సౌత్ సినిమాల్లో పవర్ ఫుల్ హీరోయిన్ గా మారిపోయింది. ఒకదాని తర్వాత ఒకటి అదుతేమైన పాత్రలు చేస్తూ స్టార్ గా రాణిస్తుంది. అత్యధిక పారితోషికం తీసుకునే సౌత్ నటీమణులలో ఆమె ఒకరు. తెలుగు తమిళ్ సినిమాలతో పాటు ఇటీవలే బాలీవుడ్ లోకి కూడా అడుగు పెట్టింది. రీసెంట్ గా ఆమె నటించిన సినిమా ఏకంగా 1000కోట్లకు పైగా వసూల్ చేసి రికార్డ్ క్రియేట్ చేసింది. ఇంతకు ఆ చిన్నారి ఎవరంటే.పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నారి మరెవరో కాదు ప్రముఖ హీరోయిన్ నయనతార. సూపర్ స్టార్స్ లిస్ట్ లో నయనతార ఒకరు. ఈ స్టార్ హీరోయిన్ కు లేడీ సూపర్ స్టార్ అనే బిరుదు ఉంది. బాలీవుడ్‌లోనూ ఈ బ్యూటీకిడిమాండ్ పెరిగింది. షారుఖ్ 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది ఈ అమ్మడు. తొలి సినిమాతోనే బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంది. పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నారి మరెవరో కాదు ప్రముఖ హీరోయిన్ నయనతార. సూపర్ స్టార్స్ లిస్ట్ లో నయనతార ఒకరు. ఈ స్టార్ హీరోయిన్ కు లేడీ సూపర్ స్టార్ అనే బిరుదు ఉంది. బాలీవుడ్‌లోనూ ఈ బ్యూటీకి డిమాండ్ పెరిగింది. షారుఖ్ 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది ఈ అమ్మడు. తొలి సినిమాతోనే బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంది. నయనతార అసలు పేరు డయానా మరియం కురి యన్. 2003లో 'మనసీనక్కరే' అనే మలయాళ చిత్రంతో సినీ ప్రయాణం మొదలుపెట్టింది. మలయాళంలో కొన్ని సినిమాలు చేసిన తర్వాత తెలుగు, తమిళ చిత్రాల వైపు అడుగులేసింది. 'అయ్యా' ఆమె తొలి తమిళ చిత్రం. 2011లో 'శ్రీరామరాజ్యం' సినిమాలో ఆమె నటనకుగాను ఫిలింఫేర్ అవార్డు ఆడుకుంది. 2011కి ముందు నయనతార క్రిస్టియన్. 2011లో క్రిస్టియన్ మతాన్ని విడిచిపెట్టి హిందూ మతాన్ని స్వీకరించింది.నయనతార అసలుపేరు డయానా మరియం కురియన్. 2003లో 'మనసీనక్కరే' అనే మలయాళ చిత్రంతో సినీ ప్రయాణం మొదలుపెట్టింది. మలయాళంలో కొన్ని సినిమాలు చేసిన తర్వాత తెలుగు, తమిళ చిత్రాల వైపు అడుగులేసింది. 'అయ్యా' ఆమె తొలి తమిళ చిత్రం. ఒక్కో సినిమాకు 20 నుంచి 25 కోట్ల రూపాయలు వసూల్ చేస్తుంది. అలాగే ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ లిస్ట్‌లో దాదాపు 200 కోట్ల నికర విలువ కలిగిన ఏకైక సౌత్ నటిగా నయనతార నిలిచింది.స్టార్ కొరియోగ్రాఫర్ ప్రభుదేవ్‌ను పెళ్లి చేసుకునేందుకే ఆమె హిందూ మతంలోకి మారిందని అప్పట్లో పెద్ద చర్చ నడిచింది. కానీ వారి బంధం ఎక్కువ కాలం నిలవలేకపోయింది. నయనతార 2022లో దర్శకుడు విఘ్నేష్ శివన్‌ని పెళ్లాడింది. ఆ తర్వాత సరోగసీ ద్వారా ఇద్దరు తల్లిదండ్రులు అయ్యారు. వీరికి కవలలు. ప్రస్తుతం సౌత్ లో అత్యంత రెమ్యునరేషన్ తీసుకుంటుంది నయనతార. ఒక్కో సినిమాకు 20 నుంచి 25 కోట్ల రూపాయలు వసూల్ చేస్తుంది. అలాగే ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ లిస్ట్‌లో దాదాపు 200 కోట్ల కలిగిన ఏకైక సౌత్ నటిగా నయనతార నిలిచింది.

# విన్నర్ అతనే గూగుల్ కూడా ఫిక్స్ అయ్యిపోయింది

ప్రచార ఆరాటేం, పాపులార్టీ అంటే ఇష్టపడే దివ్వెల మాధురికి బిగ్ బాస్ షో కి సెలక్ట్ కావటం ఒక మంచి అవకాశమే అని చెప్పవచ్చు. అందుకే బిగ్ బాస్ షో లోకి మాధురి భారీ ఎక్స్ పెర్టేషన్స్ తోనే ఎంట్రీ ఇచ్చింది. ఉన్నన్ని రోజులు మాధురి కాస్త గడుసుగానే ఉంటూ తోటి పార్టిసిపెంట్స్ తో తగువులు పెట్టుకుంటూ ఉండేది. ఈ క్రమంలోనే బిగ్ బాస్ హౌస్ లో ఎక్కువ రోజులు ఆమె ఉండలేకపోయారు. చివరకు ఎలిమినేట్ అయి బయటకు వచ్చారు. అయితే బిగ్ బాస్ హౌస్‌లో దివ్వెల మాధురి గడిపిన కొద్ది రోజులకు గాను ఆమెకు భారీ రెమ్యూనరేషన్ నే ముట్టజెప్పారట. ఆమె ఉన్న కొన్ని రోజులకు రూ.9 లక్షలు ఇచ్చారట.బిగ్‌బాస్‌లో వచ్చిన డబ్బును మాదురి ఏం చేస్తుంది.దువ్వాడ శ్రీనివాస్,మాధురి జంట గత కొంత కాలంగా ఏం చేసిన సెన్సేషనల్. ఇపుడు బిగ్ బాస్ లో పార్టిసిపేట్ చేయటం కూడా మాధురికి మరింత పాపులార్టీని తీసుకువచ్చింది. ఈ పాపులార్టీతో ఆమె సేవా కార్యక్రమాలు వంటివి చేపడుతున్నారు. బిగ్ బాస్ లో తనకు వచ్చిన రెమ్యునరేషన్ డబ్బులను ఆపదలో ఉన్న వారికి దదువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి.. ఈ జంట అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారు ఉండరు.ఈ లేటు వయసు ఘాటు ప్రేమికులు సోషల్ మీడియా ఇంటర్వ్యూలు, రీల్స్, అనేక కాంట్రవర్షీలతో మస్తు ఫేమస్ అయిపోయారు. దివ్వెల మాధురి ఏ చిన్న రీల్ చేసిన, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దానికి అబ్బో బోలెడన్ని లైక్ లు, ఎంతో మంది ఫాలోవర్సు. ఈ ఫాలోయింగ్ చూసే ఇటీవల ఆమె మా టీవీ నిర్వహిస్తున్న బిగ్ బాస్ షోకి సెలెక్ట్ అయ్యారు. కొద్ది రోజులు బిగ్ బాస్ హౌస్‌లో తన వంతు రోల్ ప్లే చేసి ఎలిమినేట్ అయి బిగ్ బాస్ హౌస్ నుంచి ఇటీవల బయటకు వచ్చేశారు. అయితే రెమ్యూనిరేషన్ ఎంత.. దాన్ని ఆమె ఏం చేస్తున్నారో తెలుసా? అయితే తెలుసుకుందాం పదండిానం చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. గొప్ప మనసున్న వ్యక్తిగా పేరు పొందుతున్నారు. బిగ్ బాస్ షోలో వచ్చిన పారితోషకంతో అనారోగ్యంతో ఇటీవల హాస్పిటల్ పాలైన తన అనుచరుడు లక్ష్మీనారాయణను దువ్వాడ శ్రీనివాస్ తో కలిసి ఇటీవల పరామర్శించి వైద్య ఖర్చులు నిమిత్తం రూ.30వేలు అలాగే వ్యాపార నిమిత్తం కిరాణా షాపు నడుపుకొనుటకు రూ.50 వేల నగదును అందజేశారు.అలాగే నరసన్నపేట నియోజకవర్గం అల్లాడ గ్రామంలో %ూ%.కుమారి అనే మహిళ ప్రేగు క్యాన్సర్ తో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని తెలుసుకొని ఆపరేషన్ ఖర్చుల నిమిత్తమై ఆమెకు లక్షా పదివేల రూపాయలు సహాయం అందించారు. అలాగే శ్రీకాకుళంలో నివాసం ఉంటున్న మాధురి ఏ చిన్న రీల్ చేసిన, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దానికి అబ్బో బోలెడన్ని లైక్ లు, ఎంతో మంది ఫాలోవర్సు. ఈ ఫాలోయింగ్ చూసే ఇటీవల ఆమె మా టీవీ నిర్వహిస్తున్న బిగ్ బాస్ షోకి సెలెక్ట్ అయ్యారు. కొద్ది రోజులు బిగ్ బాస్ హౌస్‌లో తన వంతు రోల్ ప్లే చేసి ఎలిమినేట్ అయి బిగ్ బాస్ హౌస్ నుంచి ఇటీవల బయటకు వచ్చేశారు. అయితే రెమ్యూనిరేషన్ ఎంత.. దాన్ని ఆమె ఏం చేస్తున్నారో తెలుసా? అయితే తెలుసుకుందాం కుటుంబాన్ని పరామర్శించి రూ. 20 వేలు ఆర్థిక సాయం అందించారు.అలాగే విశాఖలోని ఓ ప్రైవేట్ కాలేజీలో చదువుకుంటున్న పేద కుటుంబాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులకు కాలేజీ ఫీజ్ కట్టేందుకు కొంత ఆర్థిక సాయం అందించారు. టెక్కలి లో జరిగిన శ్రీ లక్ష్మీ గణపతి యాగానికి రూ.50 వేలు నగదు అందించారు.ఇలా బిగ్ బాస్ షో ద్వారా తనకు వచ్చిన పారితోషకాన్ని పేదలకు, ఆపదలో ఉన్నవారికి పంచి పెడుతూ ఇపుడు శభాష్ అనిపించుకుంటుంది ఈ జంట.



# విన్నర్ అతనే గూగుల్ కూడా ఫిక్స్ అయ్యిపోయింది

మరికొద్ది రోజుల్లో బిగ్ బాస్ సీజన్ 9 ముగిసిపోనుంది. ఇక ఫినాలే దగ్గరపడటంతో విన్నర్ ఎవరు అవుతారన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ప్రస్తుతం హౌస్ లో కళ్యాణ్, సుమన్ శెట్టి, సంజన, తనూజ, ఇమ్మాన్యుయేల్, భరణి , డీమన్ పవన్ ఉన్నారు. ఈ ఏడుగురిలో ఈవారం ఎవరు ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేస్తారు.? ఎవరు విన్నర్ అవుతారు .? ఎవరు రన్నర్ అవుతారన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఇప్పటికే మొదటి ఫైనలిస్ట్ గా కళ్యాణ్ పడాల నిలిచాడు. ప్రస్తుతం సెకండ్ ఫైనలిస్ట్ కోసం టాస్క్ లు జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే బిగ్ బాస్ సీజన్ మొదలైన దగ్గర నుంచి సీరియల్ బ్యూటీ తనూజ విన్నర్ అవుతుందని ప్రేక్షకులు ఊహించారు.బిగ్ బాస్ కూడా ఆమెకు సపోర్ట్ గా నిలుస్తూ వచ్చాడు. దాంతో తనుజను బిగ్ బాస్ ముద్దుబిడ్డగా ప్రేక్షకులు పిలుచుకున్నారు. ఆమె ఎం చేసిన వెనకేసుకు రావడం.. సంచలక్ గా తప్పు చేసినా కూడా పెద్దగా మందలించకపోవడంతో ప్రేక్షకులు కూడా ఆమె బిగ్ బాస్ 9 విన్నర్ అవుతుందని ఫిక్స్ అయ్యారు. కానీ ఇప్పుడు ఊహించని విధంగా రేస్ లోకి కళ్యాణ్ వచ్చాడు. టాస్క్ ల్లో సత్తా చూపిస్తున్నాడు కళ్యాణ్. అలాగే ఆట పరంగానూ కళ్యాణ్ చాలా ఇంప్రూవ్ అయ్యాడు.దాంతో ఇప్పుడు కళ్యణ్ విన్నర్ అవుతాడు అంటూ ప్రేక్షకులు అంటున్నారు. ఇదిలా ఉంటే కళ్యాణ్ విన్నర్ అని ప్రేక్షకులే కాదు గూగుల్ కూడా ఫిక్స్ అయ్యినట్టుంది. బిగ్ బాస్ సీజన్ 9 విన్నర్ ఎవరు.? అని గూగుల్ ఏఐని అడిగితే.. కళ్యాణ్ పడాల విన్నర్ అని చెప్పేసింది. దాంతో కళ్యాణ్ విన్నర్ అవ్వడం కామెంట్ చేస్తున్నారు. ఇక రన్నర్ ఎవరు అని అడిగ్గా.. తనూజ పుట్టస్వామి అని చెప్తుంది గూగుల్. మరి ఏఐ చెప్పింది నిజమో కాదు మరికొన్ని రోజుల్లో తెలిసిపోతుంది. చూడాలి ఏం జరిగుతుందో..



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794